# కాళేశ్వరం కళంకం!

దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. జరిగిన తప్పులకు క్షమాపణలు కోరాల్సిన విపక్ష నేతలు మంత్రి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌నే తప్పుల తడక అంటూ దూషించి తమ తప్పులను కప్పిపుచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర నష్టం జరిగిందనే తెలంగాణ ప్రజలు నీళ్ల కోసం కొట్లాడారని రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. ఆ నీళ్ల కోసమే ప్రత్యేక రాష్ట్రం కోరారన్నారు. నాడు తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని రేవంత్ స్పష్టం చేశారు. పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామితోపాటు సభలో చాలామంది తెలంగాణ ఎంపీలు పెప్పర్ స్ప్రే దాడికి ఎదురొడ్డి నిలబడి తెలంగాణ బిల్లును కాపాడుకున్నారని చెప్పారు. అదంతా పార్లమెంటు రికార్డుల్లో నమోదై ఉందన్నారు. అసలు బిల్లు పెట్టినపుడు కేసీఆర్ ఎక్కడున్నారని రేవంత్‌రెడ్డి నిలదీశారు.

కేసీఆర్‌కు ఏ దేవుడు చెప్పాడో!

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డంకులు తొలగించడానికి ఆనాటి మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కలిసి చర్చించి 2012లో బోర్డును కూడా ఏర్పాటు చేశారని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. అనుబంధంగా స్టాండింగ్ కమిటీ, సమన్వయ కమిటీలను కూడా వేశారని ప్రస్తావించారు. తెలంగాణ వచ్చాక మహారాష్ట్ర, తెలంగాణ ముఖ్యమంత్రులు సమావేశమైనపుడు తుమ్మిడిహెట్టి దగ్గర 152 మీటర్ల ఎత్తులో బ్యారేజ్ కట్టి ప్రాజెక్టు పూర్తి చేస్తే మహారాష్ట్రలో 1850 ఎకరాల పట్టా భూమి మాత్రమే మునుగుతుందని తేలిందన్నారు. ఇంజనీర్ల కమిటీ నివేదికలో కూడా ఈ విషయం ఉందని గుర్తు చేశారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే 1250 ఎకరాలు మాత్రమే మునుగుతుందని, గ్రామాలకు ఎలాంటి ముంపూ ఉండదని కూడా చెప్పారన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజీలు కట్టాలని పురుగు పుట్టిందే కేసీఆర్ బుర్రలోనని చెప్పారు. ఆయనకు ఏ దేవుడు ఏ రాత్రి కలలోకి వచ్చి మేడిగడ్డ వద్ద ప్రాజెక్టులు కట్టమని చెప్పారో తెలియదని, ఆయన ఆదేశాల మేరకే ఇంజనీర్లు నివేదికను ఇచ్చారని స్పష్టం చేశారు. మామ, అల్లుడు కలిసి రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని, ఇప్పటికైనా వారికి కనువిప్పు కలగాలని కోరుకుంటున్నాని చెప్పారు. స్వయంగా వారు నియమించిన ఇంజనీర్లే తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు నిర్మాణానికి అన్నిరకాల ప్రయత్నాలు చేయాలని సూచించినా ఆయన పట్టించుకోలేదన్నారు. 151 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు నిర్మించేందుకు మహారాష్ట్ర సీఎంను ఒప్పించాలని కేసీఆర్‌కు నిపుణులు సూచించారని చెప్పారు. అందుకు ఒప్పుకోకపోతే 150 మీటర్లతో నిర్మించినా ఖర్చులు పెరగకుండా చూసుకోవచ్చని చెప్పారన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన ఇంజనీర్లే మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టడం వల్ల ఉపయోగం లేదని స్వయంగా కేసీఆర్‌కు నివేదిక ఇచ్చారని రేవంత్‌రెడ్డి తెలిపారు.

కేసీఆర్, హరీశ్‌లు ఆ నివేదికను తొక్కిపెట్టి మసిపూసి మారేడుకాయ చేసి, మేడిగడ్డ వద్ద బ్యారేజీ కడితే మేలు జరుగుతుందని చెప్పి, 38,500 కోట్ల ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని అమాంతం లక్ష 47 వేల కోట్ల రూపాయలకు పెంచారని చెప్పారు. అంత ఖర్చు పెట్టినా తెలంగాణలో పచ్చని పంట పండి ఉంటే ఇవన్నీ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ ఖజానాను కొల్లగొట్టి దోచుకోవాలి, దాచుకోవాలనే ఆలోచనతోనే కేసీఆర్, హరీశ్‌లు ఇంతటి దుర్మార్గానికి ఒడిగట్టారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ సమాజానికి కళంకంగా మారిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకుంటున్న నిర్ణయాలు తెలంగాణ సమాజానికి మేలు చేయడం లేదనే అభిప్రాయంతో ఎన్నో ఒడిదుడుకుల్ని ఎదుర్కొని తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని ముఖ్యమంత్రి అన్నారు. పదేళ్లలో తెలంగాణను కొల్లగొట్టారని, ఇందుకు హరీశ్‌రావే బాధ్యుడని రేవంత్ ఆరోపించారు. 2018 వరకు సాగునీటి మంత్రిగా ఉన్న హరీశ్‌ను కేసీఆర్ హఠాత్తుగా ఎందుకు తొలగించారని ప్రశ్నించారు. తర్వాత కాలంలో పూర్తిగా కేసీఆరే సాగునీటి మంత్రిగా ఉన్నారని, ప్రాజెక్టుల పాపానికి వీళ్లిద్దరే బాధ్యులని చెప్పారు. ఇద్దరూ కలిసి తెలంగాణకు చెదలు పట్టించారన్నారు. చివరికి విజిలెన్స్, కాగ్ నివేదికలను కూడా తప్పనే స్థాయికి దిగజారారని వ్యాఖ్యానించారు. చివరికి కేసీఆర్ వేసిన కమిటీ నివేదికను కూడా తప్పంటారా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా జరిగిన తప్పులకు హరీశ్ క్షమాపణలు కోరాలన్నారు. సిట్టింగ్ జడ్జి లేదా విశ్రాంత జడ్జి విచారణకు వచ్చినప్పుడు ఎవరి ఒత్తిడి వల్ల ఇలాంటి తప్పిదాలకు సంతకం పెట్టారో వివరించాలని డిమాండ్ చేశారు.

సబితక్క ఎందుకు మాట్లాడరు?

హరీశ్ చెబుతున్నది తప్పని సబితక్క ఎందుకు చెప్పడం లేదని రేవంత్ ప్రశ్నించారు. కేసీఆర్ గోదావరి జలాలను మెదక్ వరకే పరిమితం చేసి రంగారెడ్డి జిల్లాను ఎండబెడితే గతంలో సబితక్క ధర్నా చేసిందని గుర్తు చేశారు. ఈ రోజు ఎదురుగా కూర్చొని హరీశ్ పచ్చి అబద్దాలు మాట్లాడుతుంటే సొంత జిల్లా కోసం సబితక్క మాట్లాడకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. ధర్నాలు, దీక్షలు చేసి, నాడు రాజశేఖర్‌రెడ్డిని ఒప్పించి, మెప్పించి శిలాఫలకాలు వేయించి వందల కోట్ల రూపాయల పనులు చేస్తే, ఆ పనుల్ని కేసీఆర్ సర్కారు అర్థంతరంగా వదిలేస్తే దీక్షలు, ధర్నాలు చేసిన సబితా ఇంద్రారెడ్డి ఈ రోజు మౌనంగా హరీశ్‌ను సమర్థించడం సరికాదన్నారు. తమ్ముళ్లు తప్పు చేస్తే చెప్పడం అక్క బాధ్యతని, హరీశ్ అబద్దాలను సబిత ఖండించాలని కోరారు. కేసీఆర్ స్కూల్‌లో చేరడంతో సిలబస్ మారిందని, సబిత, కడియం శ్రీహరి లాంటి సీనియర్లే పైనుంచి వచ్చిన పాఠాలను అప్పజెబుతున్నారని రేవంత్ వ్యంగ్యంగా అన్నారు.

## శ్వేతపత్రం కాదు..
# తప్పుడు పత్రం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):**
సాగు నీటి రంగంపై ప్రభుత్వం ప్రవేశపెట్టింది శ్వేతపత్రం (వైట్ పేపర్) కాదని, తప్పుడు పత్రమని (ఫాల్స్ పేపర్) అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అభివర్ణించారు. ఇది ఎన్నికల ప్రచారంలో గోబెల్స్ ప్రచారంలాగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని సీఎం అన్నారని.. నాలుగు ఎంపీ సీట్ల కోసం భూతద్దం పెట్టి చూపించే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తమను ఇరికించబోయి సెల్ఫ్ గోల్ కొట్టుకున్నారని.. గ్యారెంటీలు అమలు చేయలేక మేడిగడ్డ అంటున్నారని తప్పుబట్టారు.మేడిగడ్డ విషయంలో తప్పు ఎవరు చేసినా తప్పేనని.. త్వరగా విచారణ చేసి బాధ్యులను శిక్షించాలని కోరారు. బ్యారేజీ కూలిపోవాలనే ఉద్దేశంతోనే మరమ్మతులు ఆలస్యం చేస్తున్నారనే సందేహం కలుగుతోందన్నారు. యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చేపట్టి.. వర్షా కాలం వచ్చేలోపు పూర్తిచేసి సేఫ్ జోన్‌కు తీసుకెళ్లాలని.. లేదంటే మొత్తం బ్యారేజీనే పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అసెంబ్లీలో నీటి పారుదల శాఖ శ్వేతపత్రంపై చర్చలో భాగంగా శనివారం పలు దఫాలుగా హరీశ్ మాట్లాడారు. ఈ తరహా (మేడిగడ్డ) ఘటన దేశంలో, రాష్ట్రంలో ఎప్పుడూ జరగలేదన్నట్లు చెబుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో కడెం, మూసీ, సింగూరు, తాలిపేరు, వరంగల్ పాలెం వాగు ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయిన సంగతిని గుర్తుచేశారు. పుట్టంగండిని ఉదయం సీఎం ప్రారంభిస్తే సాయంత్రానికి మొత్తం కొట్టుకుపోయిందని పేర్కొన్నారు. దేవాదుల పైపులు పటాకుల్లా పేలిపోయాయని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న పోలవరంలోనూ డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని వివరించారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు పంజాగుట్ట ఫ్లైఓవర్ కడుతుండగానే కూలిపోయిందని చెప్పుకొచ్చారు. దురదృష్టవశాత్తు కొన్ని సందర్భాల్లో ఇలాంటి ఘటనలు జరుగుతుంటాయని వాటిపై విచారణ జరపాలని కోరారు. మిడ్‌మానేరు, ఎల్లంపల్లి ఉమ్మడి రాష్ట్రంలో పూర్తయినట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని, ఇక సభలో అడుగుపెట్టనని సవాల్ చేశారు. సాగు నీటి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మూడు రోజులుగా సభకు రాకుంటే, శాఖపై సన్నద్ధమై వస్తారని.. తమ తప్పిదాలు ఎత్తిచూపిస్తారని అనుకుంటే అలాంటిదేం జరగలేదని విమర్శించారు.

అందుకే రీడిజైన్ చేశాం..

దేశంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నప్పటికీ 2007-14 మధ్య ప్రాణహితకు ఒక్క అనుమతి కూడా తీసుకురాలేదని హరీశ్ తప్పుబట్టారు. రాష్ట్రం ఏర్పడిన 5 రోజుల్లోనే ప్రాణహితకు జాతీయ హోదా ఇవ్వాలని కేంద్రానికి లేఖ రాసినట్లు చెప్పారు. తెలంగాణ రాగానే తుమ్మిడిహెట్టి రీ డిజైన్ కోసం వేసిన కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు, ఈటల రాజేందర్ ఉన్న సంగతిని గుర్తుచేశారు. ఉమ్మడి ఏపీలో అనుమతులు లేకుండానే పనులు చేపట్టడాన్ని తప్పుపడుతూ మహారాష్ట్ర సీఎం లేఖ రాశారా? లేదా? అని ప్రశ్నించారు. నీటి లభ్యత, రిజర్వాయర్ల సామర్థ్యంపై కేంద్ర జల వనరుల సంఘం (సీడబ్ల్యూసీ) అభ్యంతరాలు తెలపడంతోనే రీ డిజైన్ చేశామన్నారు. శ్వేతపత్రంపై మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేవనెత్తే అనుమానాలను నివృత్తి చేసే సత్తా తనకుందని, రాత్రి 12 గంటల దాకా సభ పెట్టినా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. దేశంలో ఏ ప్రాజెక్టును ప్రారంభించినా పూర్తి ఆయకట్టు అప్పటికప్పుడే అందుబాటులోకి వచ్చే అవకాశం ఉండదని.. ఎస్ఆర్ఎస్పీలో 40 ఏళ్లు, సాగర్‌లో 12 ఏళ్లు, కల్వకుర్తిలో 30 ఏళ్లు పట్టిందని వివరించారు. కాళేశ్వరం కింద 98 వేల ఎకరాలకు, ఆ ప్రాజెక్టు నీటితో 400 చెరువులు నింపి 39 వేల ఎకరాలకు నీళ్లిచ్చామని హరీశ్ చెప్పారు.

కాగ్ నివేదికను కాంగ్రెస్ సీఎంలే కొట్టిపడేశారు..

కాళేశ్వరం ప్రాజెక్టుపై కాగ్ నివేదికను పట్టించుకోవాల్సిన అవసరం లేదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు, వైఎస్, కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంలుగా ఉన్న సమయంలో కాగ్ నివేదికను కొట్టిపడేశారని గుర్తుచేశారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు కాగ్ నివేదిక ఓ ఊహాగానంగా అభివర్ణించారని పేర్కొన్నారు. పనులు చేయకుండా, నాలుగు జిల్లాల్లో శంకుస్థాపన చేసిన ప్రాజెక్టు దేశంలో ఏదైనా ఉంటే.. అది ప్రాణహిత మాత్రమేనని హరీశ్ ఎద్దేవా చేశారు. హెడ్‌వర్క్స్‌ను చేపట్టకుండా.. తోకలు(కెనాల్) చేశారని ఆక్షేపించారు. రూ.6,116 కోట్ల విలువైన పనులు జరిగితే మొబిలైజేషన్ అడ్వాన్స్ కింద కాంట్రాక్టర్లు రూ.2,300 కోట్లు ఎత్తుకెళ్లారని ఆరోపించారు. కాగా, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పొలాలకు నీళ్లు వచ్చాయని, వ్యవసాయ పనుల కోసం ఇతర రాష్ట్రాల కూలీలు వచ్చారని అన్నారు.

ఏకపక్ష వివరాలతో తప్పుపట్టే యత్నం: పల్లా

కాళేశ్వరం సహా ప్రాజెక్టుల వ్యవహారాల్లో ప్రభుత్వం ఏకపక్ష వివరాలతో తమను తప్పుపట్టే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఐదేళ్లలో మౌలిక సౌకర్యాలను మెరుగుపర్చడంతోనే పంట ఉత్పత్తి పెరిగిందన్నారు. సభలో వివరణాత్మకంగా మాట్లాడే అవకాశం ఇచ్చి ఉంటే కాళేశ్వరంపై మెప్పించే ఒప్పించేవాళ్లమని తెలిపారు. ప్రతిపాదించిన 17 లక్షల ఎకరాల్లో 16 లక్షల ఎకరాల స్థిరీకరణ జరిగిందని వివరించారు. కేసీఆర్‌పై రాజకీయ కక్షతో రైతులకు అన్యాయం చేయొద్దని కోరారు.

నేను మాట్లాడుతుంటే చూపిస్తలేరంటా..
ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనపై గద్దర్, అందెశ్రీ, జయరాజు పాడిన పాటలను తన ప్రసంగంలో హరీశ్ ఉటంకించారు. కాగా, "నేను మాట్లాడుతుంటే కెమెరా నన్ను చూపిస్తలేదంట. నా గొంతే వినబడుతుందంట. కెమెరా మా దిక్కు చూపించండి సార్.. కెమెరా కూడా తిప్పుడేనా? ఇందులోనూ వివక్షేనా? సీఎం, ఉత్తమన్న, లేదంటే స్పీకరే కనిపిస్తున్నారంటా. ఇప్పుడే చిట్టీ వచ్చింది" అని హరీశ్ అన్నారు. దీనికి అలాంటిదేమీ ఉండదని.. సీనియర్ సభ్యులై ఉండి ఇలా మాట్లాడడం సరైంది కాదని స్పీకర్ బదులిచ్చారు. కాగా, మంత్రి ఉత్తమ్ శ్వేతపత్రం చదువుతుండగా, పలుసార్లు హరీశ్ ఫాల్స్.. ఫాల్స్.. ఫాల్స్! అని హరీశ్ గట్టిగా అరిచారు. మరోవైపు కాంగ్రెస్ సభ్యులు, మంత్రులు తనను అడ్డుకునే యత్నం చేయగా రన్నింగ్ కామెంట్రీ లేకుండా చూడాలని స్పీకర్‌ను హరీశ్ కోరారు. 'మీరు ఆపేస్తే వాళ్లు ఆపుతారు. ఉత్తమ్ మాట్లాడుతుండగా మీరు రన్నింగ్ కామెంట్రీ చేయలేదా?' అని స్పీకర్ ప్రశ్నించారు.
చర్చను త్వరగా ముగించండి

కేసీఆర్ జన్మదిన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీలుగా సభలో సాగునీటి ప్రాజెక్టులపై చర్చను త్వరితగతిన ముగించాలంటూ శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబును బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరారు. అయితే తమ పార్టీ ఎమ్మెల్యేలే 14 మంది మాట్లాడాల్సి ఉందని, సాయంత్రం ఆరు గంటల తర్వాతే చర్చ ముగుస్తుందని హరీశ్‌కు మంత్రి స్పష్టం చేశారు. శాసనసభలో శనివారం సాగునీటి ప్రాజెక్టుల చర్చ సందర్భంగా భోజన విరామ సమయంలో లాబీల్లోని మంత్రి శ్రీధర్ బాబు చాంబర్లో ఆయనతో హరీశ్‌రావు భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడిన శ్రీధర్‌బాబు ఈ మేరకు వివరాలు వెల్లడించారు.

## ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):**
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతమైంది. జీఎస్ఎల్వీ- ఎఫ్ 14 వాహక నౌక ద్వారా ఇస్రో ఇన్‌శాట్ డీఎస్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. శ్రీహరికోటలోని షార్ రెండో నెంబర్ లాంచ్‌ప్యాడ్ నుంచి సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్14 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం కోసం శుక్రవారం మధ్యాహ్నం 2.05 గంటలకు ప్రారంభమైంది. కౌంట్‌డౌన్ 27.30 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగింది.
ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహం ద్వారా వాతావరణ పరిశీలనలను మెరుగుపరిచేందుకు.. భూమి,

సముద్ర ఉపరితల వాతావరణం అధ్యయనం చేయనుండగా.. పరిశోధనల కోసం ఇస్రోకు మెరుగైన సమాచారం అందించనున్నది. శాటిలైట్ పదేళ్ల పాటు ఇస్రోకి సేవలు అందించనున్నది. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ మాట్లాడుతూ ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించారు. శాస్త్రవేత్తల బృందానికి అభినందనలు తెలిపారు.

అనుకున్న విధంగానే ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహాన్ని జీఎల్ఎల్వీ-ఎఫ్14 విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టిందని వెల్లడించారు. ఇన్‌శాట్ ప్రయోగం విజయవంతమైందని చెప్పేందుకు సంతోషిస్తున్నానన్నారు. నిర్దేశించి విధంగానే రాకెట్ కక్ష్యలో ప్రవేశించిందని.. ప్రక్రియ అంతా సాఫీగా సాగిందన్న ఆయన.. మిషన్‌లో పాలుపంచుకున్న శాస్త్రవేత్తలు, సిబ్బంది అందరికీ అభినందనలు తెలుపుతున్నానన్నారు.

ఇన్‌శాట్ 3డీఎస్‌తో ఖచ్చితమైన సమాచారం అందుతుందన్నారు. భూ, సముద్ర వాతావరణంపై ఖచితత్వంతో సమాచారం సాధ్యమవుతుందన్నారు. ప్రయోగం విజయవంతంగా నిర్వహించిన ఇస్రో బృందానికి కేంద్రమంత్రి జితేంద్రసింగ్ అభినందనలు తెలిపారు. అంతరిక్షరంగంలో అనేక విషయాలు సాధించామన్నారు. మోదీ ప్రోత్సాహంతో ఇస్రో వరుస విజయాలు సాధిస్తుందని పేర్కొన్నారు

# గొల్లపల్లిలో పడకేసిన పారిశుధ్యం..

**సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పట్టించుకోని అధికారులు..!**
**పల్లెప్రకృతి వనం ఎండితే అటు చూసేవారేరీ..?**





హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):
గ్రామీణ ప్రాంతాలలో సరైన నిర్వహణ లేక పారిశుధ్యం పడకేసింది. ఎటు చూసినా చెత్తాచెదారంతో పల్లెలు కంపు కొడుతున్నాయి. గొల్లపల్లి గ్రామంలో పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామంలో ఉండే డ్రైనేజీలు పూర్తిగా ధ్వంసమైన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో డ్రైనేజీ లోని మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల గ్రామాల్లో పారిశుద్ధ్యం పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినా, పనులు మాత్రం పెద్దగా జరగలేదు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నప్పటికీ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమలులో మాత్రం విఫలమయ్యారని గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగునీరు చూస్తేనే తెలుస్తుంది. గొల్లపల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనం గూర్చి చెప్పనక్కర్లేదు. పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ఎండిపోయింది. ప్రభుత్వం గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్న సంకల్పంతో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే, అధికారులు ఎవరు అటువైపు చూడకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారుతోంది. గ్రామాలకు కొత్త శోభ తీసుకురావడానికి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీలకు సూచించింది. లక్షకు పైగా నిధులు కేటాయించి




పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే గొల్లపల్లి గ్రామ పల్లె ప్రకృతి వనం పై అధికారులు మాత్రం శ్రద్ధ తీసుకోకపోవడంతో పర్యవేక్షణ కరువైంది. చిన్న గ్రామాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సైతం వ్యక్తమవుతున్నాయి.



# మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లు..

### సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే ప్రకటన

మేడారం వెళ్లే భక్తులకు రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. ఈనెల 21న మహాజతర జరుగనున్న నేపథ్యంలో ప్రత్యేక జన సాధారణ రైళ్లు నడపనున్నట్లు సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.సికింద్రాబాద్ నుంచి వరంగల్ వరకు ఐదు రోజుల పాటు, అలాగే నిజామాబాద్ నుంచి వయా సికింద్రాబాద్, వరంగల్ మధ్య 4 రోజుల పాటు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటుగా కాగజ్ నగర్ నుంచి వరంగల్ వరకు మరో ప్రత్యేక రైలు అందుబాటులో ఉందన్నారు. రైల్వే స్టేషన్ నుంచి నేరుగా మేడారంకు ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతున్నందున భక్తులకు ప్రయాణం సుగమం అవుతుందని.. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని క్షేమంగా దర్శనం చేసుకుని ఇళ్లకు తిరిగి వెళ్లాలని రైల్వే అధికారులు కోరారు.

### ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం
# విజయవంతం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):**
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టిన ఇన్‌శాట్ 3డీఎస్ ప్రయోగం విజయవంతమైంది. జీఎస్ఎల్వీ- ఎఫ్ 14 వాహక నౌక ద్వారా ఇస్రో ఇన్‌శాట్ డీఎస్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. శ్రీహరికోటలోని షార్ రెండో నెంబర్ లాంచ్‌ప్యాడ్ నుంచి సాయంత్రం 5.35 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్14 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం కోసం శుక్రవారం మధ్యాహ్నం 2.05 గంటలకు ప్రారంభమైంది. కౌంట్‌డౌన్ 27.30 గంటల పాటు నిరంతరాయంగా కొనసాగింది.
ఇన్‌శాట్ 3డీఎస్ ఉపగ్రహం ద్వారా వాతావరణ పరిశీలనలను మెరుగుపరిచేందుకు.. భూమి,

### సార్వత్రిక ఎన్నికలకు
# ఏర్పాట్లు పూర్తి

న్యూఢిల్లీ: లోక్‌సభతో పాటు కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు దాదాపుగా పూర్తయ్యాయని ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ వెల్లడించారు. ఎలక్టోరల్(ఎన్నికల) బాండ్ల పథకంపై ఇటీవల సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగానే ఎన్నికల సంఘం పనిచేస్తుందని స్పష్టం చేశారు. శనివారం భువనేశ్వర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ పారదర్శకంగా పనిచేస్తుందని తెలిపారు. ఇదే విషయాన్ని సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్లో పేర్కొన్నట్టు చెప్పారు. ఈవీఎంలు లేకుండా ఎన్నికల నిర్వహణ అంశంపై స్పందిస్తూ ఈ కేసు సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్నదని, తీర్పు వచ్చాక, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు కూడా తాము సిద్ధంగా ఉన్నట్టు ఆయన ప్రకటించారు.

# బిగ్ అలర్ట్

హైదరాబాద్: తెలంగాణలో ప్రభుత్వం మారాక రూల్స్ అన్నీ మారిపోతున్నాయి. భాగ్యనగరంలో ట్రాఫిక్ అనేది ప్రధాన సమస్య. దీనిపై రేవంత్ సర్కార్ ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం అవసరమైతే ట్రాఫిక్ నిబంధనలు మార్చడానికి కూడా వెనకాడొద్దని సంబంధిత అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వచ్చాయి. దీంతో హైదరాబాద్ సీపీ, ట్రాఫిక్ అధికారులు రంగంలోకి దిగిపోయారు.

వసూల్.. వసూల్!
హైదరాబాద్‌లో ట్రాఫిక్ రూల్స్‌పై భాగ్యనగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇక ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శనివారం నాడు సీపీ మీడియాతో మాట్లాడుతూ.. ఇక నుంచి నిరంతర ట్రాఫిక్ నియంత్రణ చర్యలను తీసుకుంటామని తెలిపారు. పార్కింగ్ ఆక్రమణలు, ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రూల్స్ ఫాలో అవ్వకపోతే చలాన్ వేసి ముక్కుపిండి వసూలు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. రూల్స్ అతిక్రమిస్తే ఎవ్వరిని వదిలే ప్రసక్తే లేదన్నారు. గూడ్స్ వాహనాలతో ట్రాఫిక్ పెరిగి పోతుందని.. వాటికి కేటాయించిన సమయంలో మాత్రమే నగరం లోపలకు రావాలని సూచించారు. మిగతా సమయంలో వస్తే చలాన్లను వేస్తామనిహెచ్చరించారు. ట్రాఫిక్‌పై కొత్త రెగ్యులేషన్స్ తేబోతున్నామని.. ట్రాఫిక్ లెస్ సిటీగా హైదరాబాద్ మారనుందని తెలిపారు. ట్రాఫిక్ రోడ్ సేఫ్టీ మంత్ నిర్వహిస్తున్నామని చెప్పారు.

అవగాహన కల్పిస్తాం..

అర్బన్ ప్రజలకు ట్రాఫిక్‌పై అవగాహన ఇస్తున్నామని తెలిపారు. వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకు 150 కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు 35వేల మంది హాజరయ్యారని తెలిపారు. ఇంటి నుంచి బయటకొస్తే సేఫ్‌గా మళ్లీ వెళ్లాలని అన్నారు. వాహనాలను ఓవర్ రాష్ డ్రైవింగ్ చేసి ఇంట్లోవారికి శోకం మిగల్చవద్దని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ ఫాలో అవుతూ హైదరాబాద్ నగరం పేరు కాపాడుదామని అన్నారు. ట్రాఫిక్ అనేది జీవనది అని పోలీసులు నిరంతరం కష్టపడుతునే ఉంటారని చెప్పారు. ఒక్కరి తప్పుతో ట్రాఫిక్ వల్ల అందరం ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. హైదరాబాద్ రోడ్లపై సాఫీగా వాహనాలు ముందుకెళ్లాలని సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి సూచించారు.

## తెలంగాణ సమాజానికి క్షమాపణ చెప్పండి

అని తెలిపారు. మేడిగడ్డ పాపాలకు కేసీఆర్, హరీష్ రావు ఇద్దరే కారణమని చెప్పారు.ఇదే ప్రాజెక్టును తుమ్మిడిహట్టి దగ్గరే కడితే మంచిదని ఇంజినీర్లు సిఫార్లు చేశారన్నారు. 151 మీటర్లతో ప్రాజెక్ట్ నిర్మించాలని పదే పదే చెప్పారన్నారు.. మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేస్తే 150 మీటర్లు అయినా మంచిదే నిర్మించారని, అయితే తాజాగా మేడిగడ్డ బ్యారేజ్ నిరుపయోగమని ఇంజినీర్లు తేల్చారని గుర్తుచేశారు. ఐదుగురు ఇంజినీర్ల బృందం స్పష్టంగా చెప్పిన విషయం ఇది అని తెలిపారు. వాస్తవాలు బీఆర్ఎస్ నేతలు గ్రహించాలని రేవంత్ కోరారు.

# వరంగల్‌లో విషాదం

తమ పిల్లలు కనిపించకపోవడంతో ఎక్కడ అని అంతా వెతికారు. చుట్టుపక్కలా వారిని అడిగారు. చివరకు ఇంటి ముందు గల సంపులో చూడగా, విగత జీవులుగా కనిపించడంతో వారి రోదనలు మిన్నంటాయి. తల్లిదండ్రులు పడుకోవడం, ఎవరూ వారిని పట్టించుకోకపోవడంతో ఆడుకుంటూ చిన్నారులిద్దరూ సంపులోపడి ఉంటారని అనుమానిస్తున్నారు. మృతదేహాలను వెలికితీసి పోస్ట్‌మార్టమ్‌కు పంపించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మేడారం జాతరకు భారీ ఏర్పాట్లు

టెలికాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ.. జాతరకు ముందుగానే పెద్ద సంఖ్యలో మేడారానికి భక్తులు వస్తున్నారని, జాతర ప్రారంభం నాటికి వారి సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. జాతరలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు, చెక్ పోస్టులు ఏర్పాటుచేయాలని సూచించారు. దాదాపు 4,800 సీసీ కెమెరాలను పెట్టనున్న ట్టు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 6 వేల బస్సులను మేడారానికి నడుపుతున్నామని, మేడారంలో 55 ఎకరాల విస్తీర్ణంలో తాతాలిక బస్‌స్టేషన్ ఏర్పాటు చేశామని, ఈ నెల 18 నుంచి 26 వరకు బస్సులను నడుపుతామని, ఇందుకు 9 వేల మంది సిబ్బందిని నియమించామని వివరించారు. పారిశుద్ధ్య నిర్వహణకు 4000 మంది కార్మికులను నియమించామని సీఎస్ చెప్పారు.
ఆకాశాన్నంటుతున్న ధరలు
రెండేండ్లకోసారి జరిగే మేడారం మహాజాతరను కొందరు అధికారులు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు ఆదాయ వనరుగా మార్చుకున్నారు. తల్లుల చెంతకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు కల్తీ వస్తువులను అంటగడుతూ అందినకాడికి దోచుకుంటున్నారు. బయట మార్కెట్‌లో చవకగా దొరికే వస్తువులకు.. పదింతలు ధరలు పెంచి భక్తుల జేబులు గుల్లచేస్తున్నారు. నాసిరకం వస్తువులను బ్రాండెడ్ వస్తువులతో సమానంగా ప్యాకింగ్ చేసి దందా కొనసాగిస్తున్నారు. కాలం చెల్లిన వాటర్ బాటిళ్లు, కూల్‌డ్రింక్‌లను భక్తులకు అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్‌లో రూ.20కి దొరికే లీటర్ వాటర్ బాటిల్‌ను రూ.50, రూ.20 లభించే కూల్‌డ్రింక్‌ను రూ.50, రూ.20ల కొబ్బరికాయను రూ.50 నుంచి రూ.60 వరకు, రూపాయికి దొరికే పసుపు, కుంకుమ ప్యాకెట్లను పది రూపాయలకు విక్రయిస్తున్నారు.
30 జన్ సాధారణ్ రైళ్లు
మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే 30 జన్ సాధారణ్ (ప్రత్యేక) రైళ్లను శనివారం ప్రకటించింది.

# కొత్తగూడెం మున్సిపాలిటిలో కోట్లకు పడగలెత్తిన షాడో కౌన్సిలర్లు

## వీరి అవినీతి,సెటిల్మెంట్లపై విచారణ జరిపించాలని కోరుతున్న రాజకీయ విశ్లేషకులు

## బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం కూడా వీరేనని సొంతపార్టీ నాయకుల ఆరోపణలు

## బీఆర్ఎస్ గెలుపులో చెల్లని షాడో కౌన్సిలర్లు కాంగ్రెస్ లో మాత్రం చెల్లుతారా అంటూ సెటైర్లు వేస్తున్న జనం




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.17/ అక్షరం న్యూస్బీ భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణ మున్సిపల్ మహిళా కౌన్సిలర్ల భర్తల సెటిల్మెంట్ల దందా పై విచారణ జరిపించాలని రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు. ఎన్నికల అనంతరం కోట్ల రూపాయలు ఖర్చు చేసి మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం పై గురి పెట్టిన షాడో కౌన్సిలర్లకు ఇన్ని కోట్ల రూపాయల సొమ్ము ఎక్కడిదని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా ను నట్టేట ముంచింది వీరే నని బీఆర్ఎస్ నేతలు చెప్పకనే చెబుతున్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే వనమా కు దెగ్గరగా ఉంటూనే జలగం కు అనుకూలంగా పని చేసి బీఆర్ఎస్ ను మూడవ స్థానంలో నిలబెట్టారని బహిరంగంగానే చర్చించుకుంటున్నా రాజకీయ విశ్లేషకులు. వీరు ఇప్పుడు కాంగ్రెస్ లో చేరి ఇంకా ఎంత సొమ్ము వెనక వేసుకునే ప్లాన్ లో ఉన్నారో నని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. షాడో కౌన్సిలర్ల చేతివాటానికి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మహిళా కౌన్సిలర్ల భర్తల సెటిల్మెంట్లపై ప్రతి వార్డులో ఎన్నో కథలు గుట్టలు గుట్టలుగా ఉన్నాయని, వార్డులో ఎవరికి దళిత బంధు కావాలన్నా ,ఎవరికి ఇంటి పట్టా రావాలన్నా ,ఆఖరికి పింఛన్ లోను అలాగే ఎవరైనా ఇల్లు అమ్ముకోవలన్నా వీరి దెగ్గరకు రావాల్సిందే ,వీరికి ఎంతో అంత ముట్ట చెప్పాల్సిందే ,లేక పోతే ఇక అంతే సంగతులు ,నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ చేసిన దళితబంధు పథకం పంపిణీ పై సిబిఐ విచారణ జరిపితే మొత్తం షాడో కౌన్సిలర్ల భాగోతం బయటపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక్కో దళితబంధు పథకానికి సుమారు 3నుండి5 లక్షల వరకు వసూళ్లు చేసినట్టు షాడో కౌన్సిలర్ల పై ఆ వార్డు ప్రజల నుంచే ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికలకు ఇంకా కొన్ని నెలలు మాత్రమే ఉండడం ఇంతదాని కోసం అవిశ్వాస తీర్మానం చేయాలని షాడో కౌన్సిలర్ల భర్తలు హడావుడి చేయడం వెనుక మతలబు ఏంటని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చైర్ పర్సన్ పని తీరు నచ్చకపోతే ఇన్ని రోజులు ఆమెతో కలిసి ఎలా పని చేశారని , అసెంబ్లీ ఎన్నికల్లో తారుమారైన విజయాన్ని చూసి వీరు రంగులు మారుస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా ఏ ఎండకు ఆ గొడుగు పట్టే షాడో కౌన్సిలర్ల చేతివాటం పై విచారణ జరిపి వార్డుల్లో జరుగుతున్న వైట్ కాలర్ అవినీతిని అరికట్టాలని పలువురు రాజకీయ విశ్లేషకులు, ప్రజలు కోరుతున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఫిబ్రవరి 17:**
మండలంలోని కుర్చపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినత్సోవం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యా బోధనలు చేసి పలువురుని అంబుర పరిచా రు. డీఈఓగా 10వ తరగతి విద్యార్థి శాతరబోయిన నాగేష్, పీఈటీగా అరవిందరెడ్డి, తెలుగు టీచర్గా పార్నంది రుత్విక్, గొంగళ్ల ప్రణయ్, హింది టిచర్ గా వంగాల కావ్య, సైన్స్ వంగాల శృతి, హరిక, వార్నంది పవిత్రలు వ్యవహిరిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా తరగతి గదిలో పాఠ్యాంశాలు బోధించడంమహా ఆనందంగా ఉందన్నారు,జీవితంలో మర్చిపోలేని పలువురు విద్యార్థులు అన్నారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# కేసీఆర్ అసెంబ్లీకి రావాలి... మంత్రి పొంగులేటి

**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 17 /అక్షరం న్యూస్ :/**



మాజీ సీఎం బీఆర్ఎస్ నేత అసెంబ్లీకి రావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. అప్పుడే మేడిగడ్డ సమస్య పరిష్కారం చూపే వీలు కలుగుతుందని ఆయన అన్నారు. త్వరగా ప్రాజెక్టు కట్టాలని ఆత్రుత తో నాణ్యత గురించి పట్టించుకోలేదని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టు లోని భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ మొన్నటి వరకు కెసిఆర్ దేవాలయం అన్నారని ఇటీవల మేము మేడిగడ్డ పర్యటనకు వెళితే బొందల గడ్డకు వెళ్లారా అని నల్లగొండ సభలో అన్నారని గుర్తు చేశారు. దేవాలయం అన్న మేడిగడ్డ ఎందుకు బొందల గడ్డ అయిందో చెప్పాలని పొంగులేటి ప్రశ్నించారు.

# అంతర్గం పోలీస్ స్టేషన్ సందర్శించిన గోదావరిఖని ఏసిపి.

**గోలీవాడ వద్ద గల సమ్మక్క గద్దెలను సందర్శించిన గోదావరిఖని ఏసీపీ రమేష్.**
**రెవిన్యూ అధికారులు,ప్రజా ప్రతినిధులు ఇతర శాఖ అధికారులతో సమావేశం.**



**గోదావరిఖని ప్రతినిధి/ (అంతర్గాం మండలం)/ పెద్దపల్లి/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:**

ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషిచేయాలని గోదావరిఖని ఏసీపీ రమేష్ స్పష్టం చేశారు.శనివారం అంతర్గం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎం.ఏసీపీ గారు స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు.
ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు 5%o%,ఫంక్షన్ వర్టికల్స్ అమలు అయ్యేటట్లు చూసుకోవాలని,సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు,వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో వర్టికల్స్ వారిగా వారి విధులు అడిగి తెలుసుకొన్నారు



అంతర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో గల గోలివాడ గోదావరి నది సమీపంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర జరిగే ప్రదేశాన్ని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, రామగుండం సీఐ టి.ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రాబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర కు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాట్లు,దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం,ఇబ్బంది కలగాకుండా,జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు,ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మత్తు, పార్కింగ్ స్థలాల గుర్తింపు,త్రాగు నీటి ఏర్పాట్లు, స్నానాలు ఘాట్ పరశీలన,అక్కడ కావాల్సినఏర్పాట్లు ,విద్యుత్ లైట్స్,సౌకర్యం,సీసీ కెమెరాలు,వీడియో కెమెరాల ఏర్పాట్లు, ప్రస్తుతం ఉన్న సదుపాయాలు, కావాల్సిన వాటిపై అధికారుల,ప్రజా ప్రతినిధులతో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అంతర్గం ఎస్ఐ వెంకట్,రామగుండం ఎం ఆర్ ఓ రాం మోహన్, జాతర టెంపుల్ కమిటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి పాల్గొన్నారు.

# నూతన ఎస్సై కి సన్మానం




**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి మండలానికి నూ తనంగా విచ్చేసి బాధ్యతలు చేపట్టిన ఎస్సై బొజ్జ మహేష్ ను శనివారం సమాచార హ క్కు చట్టంపరిరక్షణకమిటీ సభ్యులుమర్యా దపూర్వకంగా కలిసి ఆయనకు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తరపున ప్రజలకు సమాచార హక్కు చట్టంపై మరింత అవగా హన కల్పించి ప్రజలను చైతన్యవంతులు గా తయారు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సమాచారహక్కు చట్ట పరిర క్షణ కమిటీ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ఇంతియాజ్ కామారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ లింగమయ్య లింగంపేట మండల అధ్యక్షుడుప్రభాకర్ తదితరులుపాల్గొన్నా రు

# పీజీ సెమిస్టర్ -1 ఎగ్జామ్ ఫీజ్ 4000 వసూలు చేయడం విద్య ను వ్యాపారంగా చేయడమే

## -గద్వాల్ నియోజకవర్గ బీఎస్పీ ఇంచార్జి బందారి సునంద్




**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి17/అక్షరం న్యూస్:-**
మండలం పరిధిలోగద్వాల్ లోని పిజి కళాశాలలు 1సెమిస్టర్ ఫీజ్ అధికంగా 4000 వసూలు చేయటం చాలా దుర్మార్గం అని అన్నారు. పాలమూరు యూనివర్సిటీ పరిధిలో అన్ని కాలేజీలు ఎగ్జామ్ ఫీజ్ అధికంగా 4000 వసూలు చేయడం చాలా అన్యాయం అని అన్నారు. నిరుపేద విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా ఫీజ్ కట్టినట్టు కాలేజ్ లో రిసెప్ట్ కూడా ఇవ్వకుండా ఫీజ్ వసూలు చేయడం ఎంటి పాలమూరు యూనివర్సిటీ ఎగ్జామ్ నోటిఫికేషన్ లో అన్ని పేపర్ ల గాను 1360 ఉండగా ఫీజ్ కానీ 4000 ఫీజ్ అధికంగా వసూలు చేయడం విద్య ను వ్యాపారం చేస్తున్నారు. ఇదేంటి సర్ అని అడిగితే యూనివర్సిటీ వెళ్లి అడుగు అని, యూనివ్సిటీలోని కి ఫోన్ చేస్తే అకాడమిక్ ఫీజ్ అని చెప్పడం ఎగ్జామ్ ఫీజ్ లో అకాడమిక్ ఫీజ్ ఎందుకు వస్తుంది సర్ అంటే 4000 కట్టాల్సిందే అని అనడం ఎంటి ఇంత దిగజారుడు ఎంటి అని బహుజన సమాజ్ పార్టీ గద్వాల్ నియోజకవర్గ ఇంచార్జి బండారీ సునంద్ మాట్లాడటం జరిగినది. కాబట్టీ వెంటనే విద్యార్థులు కు ఫీజ్ 1360 కట్టించుకోవాలి 4000 అడిగితే పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సవరాన్న, ప్రధాన కార్యదర్శి చీంతరేవుల ముని ,సురేష్ ,రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డితో పాటు ఏర్పాట్లను పరిశీలించిన పరికపల్లి శ్రీను..



**ఖమ్మం )వైరా ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు రిసెప్షన్ వేడుక ఈనెల 18న కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో జరగనుంది. ఈ సందర్భంగాశనివారం కల్లూరు మండలం తిరువూరు రోడ్డున పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు రిసెప్షన్ పనులను పొంగులేటి ప్రసాద్ రెడ్డితో పాటు కొణిజర్ల మండలం కాంగ్రెస్ పార్టీ పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కొనిజర్ల మండల కౌంటర్ వన్ ఇన్చార్జిగా ఉన్న పరికపల్లి శ్రీను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు గడల నరేంద్ర నాయుడు, కావూరి శీను, పాప కంటి చిన్నబాబు, కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఊటుకూరి రంజిత్, పది మల నరేష్, నక్క వెంకట్ తదితరులు పరిశీలించిన వారిలో ఉన్నారు.


# కంచనపల్లి సొసైటీమహాజన సభ వాయిదా




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 17 :**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఆరు నెలలకు ఒకసారి జరిగే మహాజన సభ శనివారం మండలంలోని కంచనపల్లి గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంస్థ చైర్మన్ చీమలపాటి రవీందర్ జి అధ్యక్షతన ఏర్పాటు చేయగా తొమ్మిది మంది డైరెక్టర్లు, కొంత మంది రైతులు మాత్రమే పాల్గొన్నారు.ఇద్దరు డైరెక్టర్ లు గైర్హాజరయ్యారు.దింతో సభను మార్చి 2 తారీఖున మహాజన సభను నిర్వహించడానికి చైర్మన్ రవీందర్ జీ సభను వాయిదా వేయడం జరిగింది.కార్యక్రమంలో వైస్ చైర్మన్ మూడ్ ధర్మ,సీఈఓ ప్రశాంత్,జిల్లా పర్యవేక్షణ అధికారులు,డైరెక్టర్లు అయిత జయరాములు,కడుదుల విజయ, పసుల ఏలియా,గూడెల్లి మహేష్,గొరిగే వెంకటస్వామి, మేడిపల్లి వెంకటేశ్వర్లు, జిట్టే వీరస్వామి,ఇల్లందుల రవి,సల్లా దామోదర్ రెడ్డి, రైతులు రాపోలు రామ్మూర్తి,గుగులోతు కొంరెల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఫిబ్రవరి 17:**
మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శనివారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జడ్స్ టీసీ కార్యాలయంలో జిల్లా జడ్స్ టీసీ ఫోరం అధ్యక్షులు బొల్లం ఆజయ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులతో కలిసి ఆయన కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ సార్ ఆయురారోగ్యాలతో పది కాలల పాటు చల్లంగా ఉండాలని దేవున్ని కోరిన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతుబంధ సమితి జిల్లా సభ్యులు మారుజోడు రాంబాబు, టీఆర్ఎస్ యూత్ మండల నాయకులు తిరుపతి, నీల ఆగయ్య. నామాల బుచ్చయ్య,మహమ్మద్ బాసుమియా, బంద కుమారస్వామి, సమ్మయ్య, మేకల ఆజయ్ తదితరులు పాల్గొన్నారు..



# ఇంజనీరింగ్ విద్యార్థికి 5వేలు ఆర్థిక సహాయం

**ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)**
ఆర్థికంగా వెనుకబడిన వారికి లయన్స్ క్లబ్ వైరా ఆర్థిక సహకారాన్ని అందించడంలో
భాగంగా వైరాకు చెందిన ఇంజనీరింగ్ చదువుకునే విద్యార్థి దివ్వెల భరద్వాజ్ కు 5వేలు రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళి కృష్ణ సహకారంతో అందజేస్తున్నామని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులతో పాటు ఆర్థికంగా వెనకబడిన వారిని ఆదుకోవడమే లయన్స్ క్లబ్ ప్రధాన దేయమని ఈ సందర్భంగా వెల్లడించారు. నిత్యం అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ కాపా మురళీకృష్ణ కు లయన్స్ క్లబ్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, కట్ల సురేష్, కొల్లా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జెడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి పై అవిశ్వాసం పిడుగు

**కాంగ్రెస్ పార్టీలో చేరిన 24 గంటలు గడవకముందే అవిశ్వాస తీర్మానం.**
**అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ కు అవిశ్వాస తీర్మాన పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ జడ్పిటిసిలు.**

**వికారాబాద్, ఫిబ్రవరి 17, అక్షరం న్యూస్ :**
వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి పై బీఆర్ఎస్ జడ్పిటిసిలు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. మొత్తం 12 మంది టిఆర్ఎస్ జెడ్పిటిసిలు తీర్మానంపై సంతకాలు చేసి శనివారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ కు అందించారు.
శుక్రవారం సునీత మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్లో చేరారు. 24 గంటల గడవకముందే బీఆర్ఎస్ అధిష్టానం వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి పై అవిశ్వాసం పెట్టించింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు చెందిన సొంత జిల్లాలోనే ఈ పరిణామం చోటు చేసుకోవడం జిల్లాలో రాజకీయ దుమారం రేగింది.శనివారం బిఆర్ఎస్ పార్టీ కి చెందిన మొత్తం 12 మంది జడ్పిటిసిలు చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం పై సంతకాలు చేశారు. జిల్లాలో మొత్తం 18 మంది జెడ్పిటిసి లో ఇద్దరు మాత్రమే కాంగ్రెస్ పార్టీ జెడ్పిటిసిలు. అయితే అవిశ్వాసానికి సరిపోయే 12 మంది సంతకాలు చేసి అదనపు కలెక్టర్ లింగ్య నాయక్ కు అవిశ్వాస పత్రం ఇవ్వడం గమనర్హం అయితే వికారాబాద్ జిల్లాలో ఈ రాజకీయ దుమారం ఎక్కడికి వెళ్తుందో చూడాలి.



# కాళేశ్వరం ప్రాజెక్టుతో జిల్లాకు ఒరిగిందేమీ లేదు.

**పెద్దపల్లి జిల్లాలో ఒక్క ఎకరాకు సాగునీరు రాలేదు.**
**లక్ష కోట్లు పెట్టి రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు.**
**మేడిగడ్డ మేడి పండులా మారింది.**
**నాటి బీఆర్ఎస్ పైఎమ్మెల్యే విజయ రమణారావు ఫైర్.**



**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్**

లక్ష్య కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు ఒరిగిందేమీ లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై శనివారం అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేసిన సందర్భంగా జరిగిన చర్చలో ఎమ్మెల్యే విజయ రమణరావు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టును బీఆర్ఎస్ ఏటిఎంలా మార్చుకుందని, దోచుకుని దాచుకునెందుకే ప్రాజెక్టును ఇష్టానుసారంగా నిర్మించారని విమర్శించారు. కట్టిన మూడేళ్లకు మేడిగడ్డ మేడిపండులా మారిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ద్వారా కోటి ఎకరాలకు సాగునీరు అందిస్తామని నాటి కేసిఆర్ సర్కార్ ప్రగల్భాలు పలికి ఆచరణలో చిత్తశుద్ధి చూపలేదన్నారు. అన్నారం బరాజ్ లీకేజీ, సుందిల్లకు బుంగ ఏర్పడడం కేసిఆర్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని మండిపడ్డారు. పక్కనే ఉన్న మంథని, పెద్దపల్లి, రామగుండం నియోజకవర్గాల రైతులకు ఒక్క ఎకరాకు కూడా కాళేశ్వరం నీరు అందలేదన్నారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించని అసమర్థ బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్ కు పట్టం కట్టారని, ఓర్వలేక మాజీ సీఎం కేసిఆర్ ప్రస్థుత సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయమన్నారు. నల్లగొండలో కేసిఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతికి, తప్పిదాలపై అప్పటి సీఎం, మంత్రి భేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీటిపారుదల రంగంపై శ్వేత పత్రం విడుదల చేసి ప్రజలకు వాస్తవాలను తెలిపి ప్రజా పాలన అందిస్తున్న ఘనత కాంగ్రెస్ సర్కార్ కే దక్కిందన్నారు. పెద్దపల్లి జిల్లా రైతులకు చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని వివరించారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన డిసిపి

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్):**

ఈ నెల 21 నుండి 24 వరకు జరిగే ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను డిసిపి బారీ పరిశీలించారు. శనివారం ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్దకు చేరుకున్న డిసిపి బారీ కి జాతర కమిటీ చైర్మన్ మాడుగుల వీరస్వామి, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవార్ల గద్దెల వద్ద డిసిపి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జాతరకు సంబందించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. వాహన పార్కింగ్, క్యూ లైన్లు, పోలీస్ సిబ్బంది, భక్తులకు కల్పించే వసతులు, కంట్రోల్ రూం ఏర్పాట్లపై డిసిపి సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇందులో ఎల్కతుర్తి సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై సాయిబాబు, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఊసకోయిల ప్రకాష్, ఆదరి రవీందర్, మాడుగుల గోపి, జాతర కమిటీ సభ్యులు ఉన్నారు.



## ఏరియా హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు బ్రెడ్ పంపిణీ...!

**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వారు అందించే సేవలను గుర్తించి వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ల కు పండ్లు బ్రెడ్ పంపిణీ.**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ వంద పడకల ఆసుపత్రిలో శనివారం రోజున తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవా న్ని పురస్కరించుకొని వీరి అభిమాని మల్యాల వాస్తవ్యులు ఈర్లపల్లి రాజు అందించిన సహకారంతో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఉన్న దాదాపు 100 మంది ఇన్ పేషెంట్లకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.ట్రస్ట్ నిర్వాహకులు మహేష్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పేషంట్లకు పండ్ల పంపిణీకి సహకారం అందించిన ఈర్లపెల్లి రాజు కి కృతజ్ఞతలు తెలియజేశారుఇట్టి కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నగుబోతు రవీందర్, డాక్టర్ బెజ్జంకి రవీందర్, డాక్టర్ సాయి, ప్రతాప నటరాజు, చల్ల సత్తయ్య, నంది సాయి కుమార్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, మరియు ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏ.సీ.పీ.కృష్ణ.




**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 17, అక్షరం న్యూస్.**

ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని పెద్దపల్లి ఏ.సీ.పీ. జి.కృష్ణ సూచించారు.శనివారం రోజు సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఏ.సీ.పీ.రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు,తో పాటు పరిసరాలు పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ఫంక్షన్ వర్టికల్స్ అమలు అయ్యేటట్లు చూసుకోవాలని, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని అన్నారు శాంతి భద్రతలు చాలా ముఖ్యమని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన నిఘా పెట్టాలని, సామజిక మాధ్యమాలలో వచ్చే వదంతులు, అసత్య ప్రచారాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలని,సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి డ్రగ్స్ నియంత్రించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాత్రి పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, పాత నేరస్తులను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఏ.సి.పి. వెంట సుల్తానాబాద్ సి.ఐ జగదీష్,ఎస్.ఐ. వినీత ఉన్నారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

**పాఠశాల విద్యార్థులకు షీ టీం బృందం అవగాహన**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్: పాఠశాల విద్యార్థులు అప రిచిత వ్యక్తులతో ఎల్లప్పుడూఅప్రమత్తంగా ఉండాలని షీ టీం బృందం సూచించారు శ నివారం పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షే మ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాల లో విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులు అనవసర విషయాల్లో జోక్యం చేసుకొని తమ బంగారు భవిష్యత్తును నా శనం చేసుకోవద్దని ఏ చిన్న సమస్య వచ్చి న షీ టీం సభ్యులకు సమాచారం అందిం చాలని సూచించారు మహిళలపై జరుగు తున్న అఘాయిత్యాలు డయల్ 100 బా ల్య వివాహాల నిర్మూలన బాల కార్మిక వ్యవ స్థ మద్యపాన నిషేధం తదితర అంశాలపై అవగాహన కల్పించారు బాలికల భద్రతే షీ టీం లక్షమని విద్యార్థినులను అకతాయిలు ఎవరైనా వేధించినా వేధింపులకు గురిచేసి నా ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే 10 0 181 నంబర్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మౌనిక అధ్యాపక బృందం షీ టీం పోలీసు లు సుప్రజ శ్రీనివాస్ గిరిజన విద్యార్థి సం ఘం జిల్లా అధ్యక్షుడు సభావత్ వినోద్ జా తీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు కు రుమ సాయిబాబా పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# జీవితం చాలా విలువైనది వాహనాలు జాగ్రత్తగా నడపాలి....!

**జిల్లాలో గ్రామీణ యువతీ యువకులకు జిల్లా పోలీస్ శాఖ,రోడ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో దశల వారిగా నిర్ణీత రుసుముతో కూడిన లైసెన్స్ మేళ.**
**డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలని ఉద్దేశంతో లైసెన్స్ మెళకు శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ.**
**రుద్రంగి మండల పరిధిలోని 50 మంది యువతి,యువకులకు లర్నింగ్ లైసెన్స్ లు అందజేషిన జిల్లా ఎస్పీ.**



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఫిబ్రవరి - 17 (అక్షరం న్యూస్):**

జిల్లాలో డ్రైవింగ్ వచ్చిన ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో దశల వారిగా గ్రామీణ ప్రాంత యువతి యువకులకు జిల్లా పోలీస్ శాఖ, రోడ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మెళ నిర్వహించి వారికి లైసెన్స్ అందజేయనున్నట్టు జిల్లా ఎస్పీ తెలిపారు.రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామలల్లో లైసెన్స్ మెళ గురించి అవగాహన కల్పించి,వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి,వారికి డ్రైవింగ్ లైసెన్సు కి సంబంధించిన ఆన్లైన్ పరీక్ష పై అవగాహన కల్పించి 50 మంది యువతి యువకులకు



శనివారం రోజున ఆర్టీవో కార్యాలయంలో లర్నింగ్ లైసెన్స్ అందజేషిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....ఈరోజుల్లో ద్విచక్ర వాహనం లేని ఇల్లు లేదని,వాహనం ఉన్నా చాలా మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే వాహనాలతో రోడ్లపైకి వస్తున్నారు. లైసెన్స్ లేకుండా వాహనం నడిపేవారికి రోడ్డు భద్రతపై అవగాహన సరిగా లేకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు.అదేవిధంగా లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపి ప్రమాదాల భారిన పడినప్పుడు వారికి వచ్చే వారికి వచ్చే ప్రమాద భీమా వర్తించదు అన్నారు.జిల్లాలో డ్రైవింగ్ వచ్చిన వారికి లైసెన్స్ ఉండాలనే ఉద్దేశ్యంతో దశల వారిగా గ్రామీణ ప్రాంత యువతి యువకులకు జిల్లా పోలీస్ శాఖ మరియు జిల్లా రోడ్ రవాణా శాఖ ఆధ్వర్యంలో లైసెన్స్ మెళ నిర్వహించి లైసెన్స్ లు అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి దశలలో రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో లైసెన్స్ మెళపై అవగాహన కల్పించగా 50 దరఖాస్తులు రావడం జరిగిందని,వారికి డ్రైవింగ్ లైసెన్స్ ఆన్లైన్ టెస్ట్ కి సబధించిన పరీక్ష పై అవగాహన కల్పించి, వారితో నిర్ణిత రుసుముతో ఆన్లైన్ లో స్లాట్ బుక్ చేపించి జిల్లా పరిధిలోని ఆర్టీవో కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ కి లర్నింగ్ టెస్ట్ సంబంధించిన పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణత పొందిన 50 మందికి లర్నింగ్ లైసెన్స్ కు అందజేయడం జరిగిందని వీరికి త్వరలో డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించి డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించి డ్రైవింగ్ లైసెన్స్ లు అందజేయడం జరుగుతున్నరు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి, సి.ఐ కిరణ్ కుమార్, ఎం వి ఐ కిషోర్ ,ఎస్.ఐ అశోక్ సిబ్బంది, యువతి యువకులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ యాంటీ కరప్షన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడిగా వేల్పుల మురళీధర్ యాదవ్

**జ్యోతి నగర్ ఫిబ్రవరి 17 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




విజిలెన్స్ అండ్ యాంటీ కరప్షన్ కౌన్సిల్.. వి ఏ సి సి రాష్ట్ర అధ్యక్షుడిగా గోదావరిఖనికి చెందిన సీనియర్ న్యాయవాది, సామాజికవేత్త వేల్పుల మురళీధర్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కౌన్సిల్ చైర్మన్ డా. రాజలింగు మోతె తెలిపారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను రామకృష్ణాపూర్ పట్టణంలోని కౌన్సిల్ కార్యాలయంలో శనివారం అందజేశారు. కౌన్సిల్ బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలని, అవినీతిని, సాంఘిక దురాచారాలను నిర్మూలించడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. పోలీస్, ప్రెస్ మీడియా సమన్వయంతో నేరాల నియంత్రణకు కృషి చేయాలన్నారు. తనకున్న పరిధి మేరకు ప్రజల కోసం పనిచేస్తానని మురళీధర్ యాదవ్ తెలిపారు.

## బాలికల మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులంలో వార్షికోత్సవ వేడుకలు

**పిల్లల బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోండి,పాఠశాల బాధ్యత నేను తీసుకుంటా**
**పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**కొడకండ్ల,ఫిబ్రవరి17(అక్షరం న్యూస్):**




కొడకండ్ల మండలం మొండ్రాయి గ్రామంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో శనివారం రోజున నిర్వహించిన వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని చిన్నారులతో సరదాగా గడిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాలికలు చదువుల్లో ముందుంటారని అందరూ అంటారని అది మీరు నిజం చేస్తారని అనుకుంటున్నానని తల్లితండ్రుల సంతోషం కంటే మనకు ఏది ముఖ్యం కాదని, చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని,నేటి బాలలే రేపటి పౌరులని,మీ జీవిత లక్ష్యంపై గురి పెడితే విజయాలు మీ చెంతకు చేరుతాయని,మీ ఉన్నత చదువుల్లో నేను తోడుంటానని మీ కలలు సాకారం చేసుకునే దిశగా అడుగులు వెయ్యండని,మీ అందరిని చూస్తుంటే చాలా సంతోషం వేస్తుందని ఇంత మంది ఝాన్సీ,యశస్విని లు ఉన్నారా అని అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల బాధ్యత మీరు తీసుకోండి, మీ పాఠశాల బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం, విద్యార్థినిలు,వారి తల్లిదండ్రులు, పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి క్రీడలకు ఓదెల మండల విద్యార్థులు

**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)**




:రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న కనగర్తి పాఠశాల జూనియర్ క్రీడాకారులు

నల్గొండ జిల్లా మల్లారెడ్డి గూడెం లో శనివారం రోజున జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటిల్లో పాల్గొన్న దాసరి పద్మ హన్మయ్య జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కనగర్తి జూనియర్ విద్యార్థులు పెండెం అభినయ ,దొడ్డి వైష్ణవీ లు ఉత్తమ ప్రతిభ కనబరిచారు .ఈ సందర్బంగా పాఠశాల పీటి విష్ణు మాట్లాడుతూ ఫిబ్రవరి 12 న పెద్దపల్లి లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కనగర్తి జూనియర్ క్రీడాకారులకు పెద్దపల్లి జిల్లా టీమ్ లో చోటు తో పాటు రాష్ట్ర స్థాయి లో జరిగే కబడ్డీ పోటీలకు ఎంపిక కాబడ్డారు.రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులకు,మంచి నైపుణ్య శిక్షణ ఇస్తున్న పీఈటి విష్ణు ను మండల విద్యాధికారి ఎ.రాజయ్య,పాఠశాల హెచ్ఎం వై. రమేష్ అభినందించారు.కనగర్తి గ్రామం నుండి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొనడం గ్రామానికి గర్వంగా ఉందని పంచాయితీ సెక్రెటరీ ముత్యాల సందీప్ ఆనందం వ్యక్తం చేశారు.

## జీర్డ్స్ వారి సేవ అవార్డు దక్కించుకున్న సోమినేని బాలు...!

**డాక్టర్ చలిమెడ లక్ష్మీనరసింహరావు,జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావ్, ఆనంద్,చేతుల మీదుగా అవార్డు అందుకున్న సోయినేని బాలు.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 17 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన సోయినేని బాలు కు బీమారం మండలం లోని వెంకట్రావుపేట లో జీర్డ్స్ సేవ సంస్థ అధ్యక్షులు అంగడి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం శుభ సూచికం సోమినేని బాలు ఇప్పటి వరకు 56సార్లు రక్త దానం చేసి ప్రాణాలను కాపాడినారు అలాగే స్పోర్ట్స్ ను అభివృద్ధి చేయడం లాంటి సామజిక సేవ కార్యక్రమాలు 30 సంవత్సరాల నుండి బాలు జిల్లా వ్యాప్తంగా చేయడం అభినందనీయం ఈ అవార్డు బి. ఆర్.ఎస్. వేములవాడ నియోజకవర్గం ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహమారావు మరియు జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావ్ ఆనంద్ చేతుల మీదుగా తీసుకువడం జరిగింది శాలువా తో సత్కరించి మెమంటో బాలుకు అందచేశారు బాలు మాట్లాడుతూ ఈ అవార్డు నాకు రావడం ఎంతో అలాగే నాకు మరింత భాద్యత పెరిగిందని మాట్లాడినారు.



# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి**



పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్

తెలంగాణ స్వాప్నికుడు స్వరాష్ట్ర సాధకుడు సుపరిపాలకుడు బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ 71 వ జన్మదిన పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పెద్దపల్లి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని కేకు కట్ చేసి కేసిఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాల సంకెళ్లు తెంచి తెచ్చిన తెలంగాణను ప్రగతి బాటలుగా పరచి మైలురాళు ్ళ దాటించి దేశమంతా తలెత్తి చూసేలా తీర్చిదిద్దిన దార్శనికుడు కేసిఆర్ అని పోరాటంలో తన శక్తిని ధారపోసి ప్రాణాలనే పణంగా పెట్టిన కేసిఆర్ 70 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా వారు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యలతో ఉండాలని పెద్దపల్లి నియోజకవర్గ ప్రజానీకం తరుపున హృదయ పూర్వక పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్ పెద్దపల్లి మార్కెట్ మాజీ చైర్మన్ జడల సురేందర్ మండల యూత్ అధ్యక్షులు కోయడ విక్రం గౌడ్ మున్సిపల్ కౌన్సిలర్లు పస్తెం హనుమంతు పెంచాల శ్రీధర్ పూదరి చంద్రశేఖర్ రేవల్లి స్వామి బెక్కం అంజమ్మ ప్రశాంత్ కారుకుర్తి కార్తీక్ కోఆప్షన్ సభ్యులు చంద్రమౌళి ఫహీమ్ జావిద్ లతోపాటు బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు గండు రంగయ్య వెన్నం రవీందర్ కోట సమ్మయ్య గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుంభం సంతోష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాశి పాక వాసు కుక్క కనకరాజు పల్లె మధు అరికెళ్ల ప్రసాద్ ప్రేమ్ లవన్ కుమార్ బొంకూరి నరేందర్ కుక్క అశోక్ బైరం నటరాజ్ రఫీక్ మునీర్ శ్రీనివాస్ బషీర్ బాలకృష్ణ సతీష్ షకిల్ గండు వెంకన్న కొంకటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు స్థానిక బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు

## సమయపాలన పాటిస్తూ రామగుండం నగర అభివృద్ధికి తోడ్పడండి...

- అధికారులను సిబ్బందిని కోరిన నూతన కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్.
- అధికారులు సిబ్బందితో సమీక్ష.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:

సమయ పాలన పాటిస్తూ భాద్యతాయుతంగా విధులు నిర్వర్తించి నగరాన్నిఅభివృద్ధి చేయడంలో తోడ్పాటు నందించాలని అధికారులను,సిబ్బందిని రామగుండం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ సి . హెచ్ .శ్రీకాంత్ కోరారు. శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో విభాగాల వారీగా అధికారులతో సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పన్ను వసూళ్లు మెరుగు పరిచేందుకు ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే%శీ%తవరకు సెలవు దినాల్లోనూ పని చేయాలని ఆదేశించారు. మొండిబకాయదారులనుండి పన్ను వసూళ్లు రాబట్టేందుకు చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం సహించేది లేదని అన్నారు. వాయిదా వేయకుండా అన్ని పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పని వేళల్లో కార్యక్షేత్రంలో లేదా కార్యాలయంలో అందుబాటులో ఉండాలని అన్నారు. అంతకుముందు గౌతమి నగర్ లోని డి ఆర్ సి సి కేంద్రాన్ని సందర్శించారు. యంత్రాలను వినియోగం లోకి తీసుకురావాలని ఆదేశించారు. కంపోస్ట్ తయారీ పునరుద్దరించాలని ఆదేశించారు. ఈ సమావేశాల్లో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, సూపరి%శీ%టె%శీ%డింగ్ ఇంజనీర్ చిన్నారావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుచరణ్ అసిస్టెంట్ కమిషనర్ రాజలింగు,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ పాల్గొన్నారు.

## చేతి బోరు మరమ్మత్తు...



రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్:

రామగిరి మండలం బేగంపేటలోని పల్లెమీద గల చేతి బోరు చెడిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతుండగా శనివారం మరమ్మత్తు చేయించి ప్రజలకు వినియోగంలోకి తెచ్చారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అల్లి రాంమోహన్ రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరి శివ, గోవిందుల రాజీరు, నయీమొద్దీన్, సుద్దాల లింగయ్య, బక్కమల్లు కుమార్, చింటు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



పెద్దపల్లి రూరల్ ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్‌బీ

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉద్యమ రథసారథి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుగారి జన్మదిన సందర్భంగా రాఘవపురంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుకంటి చందర్ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంకటి లింగమూర్తి కికేకు తినిపించారు

## 20 లోపు అంతర్జాతీయ మహిళా దినోత్సవ అవార్డులకు దరఖాస్తులు సమర్పించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి -17 అక్షరం న్యూస్

మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో విశేష కృషి, ప్రతిభ కనబరిచిన మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అవార్డులు అందిస్తుందని, అర్హులైన వారు అవార్డుల కోసం ఫిబ్రవరి 20 లోపు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, దరఖాస్తులను %స్త్రంతీఎషఎస్త్రఘుఅశ్రీ. ఎశీఎ% మెయిల్ ద్వారా గాని, హార్డ్ కాపీని హైదరాబాద్ లోని కమిషనరేట్ కార్యాలయంలో ఫిబ్రవరి 20 లోగా సమర్పించాలని, ఇతర వివరాలకు, జిల్లా కలెక్టరేట్ లోని రూమ్ నెంబర్ 114 లో గల మహిళ, పిల్లల, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ కార్యాలయంలో లేదా 9440852495 సెల్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## జాతీయస్థాయి జూనియర్ రెజ్లింగ్ పోటీల్లో విజేతగా నిలవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి - 17 అక్షరం న్యూస్‌బీ

ఫిబ్రవరి 28 నుంచి పంజాబ్ రాష్ట్రం పటియాలలో నిర్వహించే జాతీయస్థాయి జూనియర్స్ రెజ్లింగ్ పోటీలలో విజేతగా నిలవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేటకు చెందిన సాయి తేజ ఫిబ్రవరి 7, 8 తేదీలలో హన్మకొండలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్- 20 రెజ్లింగ్ ఛాంపియన్షిప్ లో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం వహించి, గ్రీకో రోమన్ 82 కేజీల విభాగంలో అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించి స్వర్ణ పతకాన్ని సాధించడం తో పాటు జాతీయస్థాయి జూనియర్స్ రెజ్లింగ్ పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సాయి తేజ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఫిబ్రవరి 28 నుండి పంజాబ్ రాష్ట్రంలోని పటియాలలో జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలో పాల్గొనే తెలంగాణ జట్టుకు పెద్దపల్లి జిల్లా రెజ్లర్ సాయి తేజ ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. రాష్ట్ర స్థాయిలో స్వర్ణ పతకాన్ని సాధించి పెద్దపల్లి కీర్తిని ఇనుమడింపజేసిన సాయి తేజను, ప్రోత్సహిస్తున్న పెద్దపల్లి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ రఫీ, ఎం.వంశీకృష్ణలను కలెక్టర్ అభినందించారు. జిల్లాలో రెజ్లింగ్ క్రీడాభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని, సాయి తేజను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలోని క్రీడాకారులు రెజ్లింగ్ క్రీడలో మరింతగా రాణించాలని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కోశాధికారి శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శి ఎం.వంశీకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కి సన్మానం



కరీంనగర్/సైదాపూర్,ఫిబ్రవరి17 (అక్షరం న్యూస్):వేసైదాపూర్ మండలానికి బదిలీ పై వచ్చిన ఎంపిడిఓయాదగిరిని శనివారం మండల పరిషత్ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సహకర సంఘం అధ్యక్షులు కొత్త తిరుపతి రెడ్డి, బిళ్ల వెంకటరెడ్డి,భారత రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్ రెడ్డి,నాయకులు ముత్యాలవీరారెడ్డి,అబ్బిడి రవీందర్ రెడ్డి,కూతురువిద్వాన్ రెడ్డి, రాయిశెట్టి చంద్రయ్యలు శాలువాతో సన్మానం చేశారు.

## చనిపోయిన మిత్రుని కుతురి పెళ్లికి 50,000ల అర్థికసాయం చేసిన జడ్పిహెచ్ఎస్ చిన్న తాండ్రపాడు ఎస్.ఎస్.సి 2005 బ్యాచ్ మిత్రులు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఫిబ్రవరి17/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

తమతోపాటు చదివిన మిత్రుడు తెలుగు రాముడు(పెద్ద ధన్వాడ) చనిపోయిన తర్వాత ముగ్గురు అమ్మాయిలు, ఒక కుమారుడువున్న ఆ కుటుంబం పరిస్తితిని చూసి జడ్పిహెచ్ఎస్ చిన్నతాండ్రపాడులో చదివిన %బూజ%-2005బ్యాచ్ మితులందరు కలసి కొంత మొత్తాన్ని పోగుచేసి, రొటేషన్ చేస్తూ వారి కుటుంబం కోసం అండగా నిలిచారు. శనివారం తోటి మిత్రుడు టి రాముడు పెద్ద కూతురు నందిని పెళ్లి సంధర్భంగా మిత్రులందరు పెద్దధన్వాడ గ్రామంలో ఇంటికి వెళ్లి ?50,000 రూపాయలు ఆర్థికసహాయంను వారి కుటుంబానికి అందచేశారు. మిగతా ఇద్దరు అమ్మాయిల పెళ్లిళ్లకు కూడ ఇదే విధంగా అర్థిక సహాయం చేస్తూ,వారి చదువులకు కూడా ప్రోత్సహిస్తూ అండగా ఉంటామని రాముడు కుటుంబానికి ఆత్మస్థైర్యం నింపారు. పరశురాముడు, నరసింహ, మహేష్,రామాంజి, వెంకటేష్, శివకేశవ, నరేష్, ఆది నారాయణ, పరమేష్,రవి, నీలకంఠం, అంజి, అశోక్, దశరథ్ పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**పాల్గొన్న భాణోత్ మదన్ లాల్**



ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు వేడుకను వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బాణోత్ మదన్ లాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వైరా లో బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ ఎన్నికల బరిలో పోటీ చేయడానికి నేను సిద్ధం

**- రాగుల రాజ్ కుమార్**

కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్:



మండలంలోని కిష్టంపేట గ్రామ సర్పంచ్ ఎన్నికల బరిలో పోటీ చేయడానికి నేను సిద్ధమని కిష్టంపేట గ్రామానికి చెందిన రాగుల రాజ్ కుమార్ అన్నారు. గ్రామానికి బిసి రిజర్వేషన్ అయినట్లయితే తాను సర్పంచ్ గా పోటీ చేస్తాను యువ నాయకుడు బిజెపి పార్టీలో రాష్ట్ర నాయకత్వంలో మంచి గుర్తింపు ఉన్న నాయకుడు రాగుల రాజ్ కుమార్ గౌడ్ సిద్ధం మంటున్నారు.

విలేకరులతో మాట్లాడుతూ జనవరి నెలలో సర్పంచ్ ల కాలం ముగియడంతో రానున్న సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇందు కోసం కిష్టంపేట నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతుగా ప్రజా ప్రతినిధులతో ఉన్న పరిచయాలతో పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు ప్రజల్లో తనదైన ముద్ర వేసుకునేలా సమాజ సేవా లక్ష్యంగా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సర్పంచ్ బరిలో పోటీకి సిద్ధంగా ఉన్నానని సంకేతాలు పంపుతున్నారు కిష్టంపేట అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాజకీయ రంగం ప్రవేశం చేసుకున్నట్లు తెలిపారు గ్రామ పెద్దలు యువకుల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ప్రజలకు అందుబాటులో ఉంటానని కోరడం జరిగింది.

## ఘనంగా కెసీఆర్ జన్మదిన వేడుకలు...



వరంగల్ జిల్లా /సంగెం /ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర సాధకుడు,తొలి ముఖ్యమంత్రి కెసీఆర్ 70వ పుట్టినరోజు వేడుకలను సంగెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు..ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు,తెలంగాణని బంగారు తెలంగాణగా తయారు చేసిన ఒకే ఒక్కడు మన కేసీఆర్ అని అన్నారు.

మండల రైతు బంధు కన్వీనర్ కందగట్ల నరహరి మాట్లాడుతూ ఏర్రలు బారిన నేలలకు కాళేశ్వరంతో పచ్చగా మార్చి రైతులను రాజులు చేసిన ఘనత కెసీఆర్ కే దక్కుతుందన్నారు..

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,తాజా మాజీ సర్పంచులు గుండేటి బాబు,కక్కేర్ల కుమారస్వామి,గన్ను శారద సంపత్,వాసం రజిత సాంబయ్య,ఎంపీటీసీలు మెట్టుపెల్లి మల్లయ్య,రంగరాజు నరసింహస్వామి,కట్ల సుమలత నరేష్,మండల సీనియర్ నాయకులు దోపతి సమ్మయ్య, కోడూరి సదయ్య,కడుదూరి సంపత్, కాగితాల జగన్నాథ చారి,సంగెం తాజా మాజీ ఉప సర్పంచ్ కక్కేర్ల శరత్,మండల యూత్ అద్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి,ఎస్సీ సెల్ అద్యక్షుడు చిర్రా రాజు కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ పోశాల ప్రవీణ్,వివిధ గ్రామాల అధ్యక్షులు ఎండీ మైనుద్ధిన్,పూరం శ్రీనివాస్,యూత్ ఉపాధ్యక్షులు న్యాల అశోక్ యాదవ్,చిర్ర సాంబరాజు,చిర్ర రాజు,చిర్ర ప్రకాష్, గుగులోతు వెంకటేష్,వర్కాల రవి,కృష్ణ ప్రసాద్,రమేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ సీటు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

**అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



ఖమ్మం/తల్లాడ ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)

యాదవ కులానికి గుర్తింపునిచ్చి అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ సీటు ఇచ్చి, సముచిత గౌరవం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పెద్దలకు అఖిలభారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారం ఖమ్మం జిల్లా అఖిలభారత యాదవ మహాసభ కార్యాలయంలో అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ టికెట్ ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి కృతజ్ఞతాపూర్వక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెలు ఇస్తానని, యాదవులను, కురుమలను కోటీశ్వరులను చేస్తానని అభివృద్ధి చేస్తానని వాగ్దానాలు చేయడంవల్ల , కురుమ యాదవులు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గతంలో గెలిపించడం జరిగిందని, ఏరు దాటాక తప్ప తగలేసినట్లుగా, రాష్ట్రంలో దాదాపు 50 లక్షల మంది యాదవ కురుమల జనాభా ఉంటే కేవలం 3 లక్షల మందికి గొర్రెలను ఇచ్చి చేతుల దులుపుకొని డీడీలు కట్టించుకుని మిగతా వారికి గొర్రెలను ఇవ్వకుండా మోసం చేయడం జరిగిందని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించడం జరిగిందని,ఏది ఏమైనా బి ఆర్ యస్ ప్రభుత్వాన్ని ఓడించాలని సంకల్పంతో కురుమ యాదవులు ఏకత్రాటిపై నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి గెలిపించుకోవడంజరిగిందని, తెలిపారు. గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అధికార పార్టీ అండదండలతో అనేక అవకతవకలు జరిగాయి. వీటన్నింటిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో యాదవులు కురుమలకు చట్టసభలలోగాని, రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టులలో గాని ప్రాతినిధ్యం కల్పించాలని, డీడీలు కట్టిన లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేయాలని వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో దుబాకుల వెంకటేశ్వర్లు, బమ్మిడి శ్రీనివాస్, సత్తి వెంకన్న, చేతుల నాగేశ్వరరావు, జోన బోయిన పాపయ్య, గూదే భద్రయ్య, రాచబంటి రవి, పొదిల పెద్ద పాపారావు, కాల్వ నరసింహారావు పొదిల నరేష్, చింతల ఉపేందర్ పొదుల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ ఏనుకూరులో తల్లిదండ్రుల సమావేశం



ఖమ్మం/ తల్లాడ ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)

జడ్పిహెచ్ఎస్ ఏన్కూర్ లో విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు కె. సైదయ్య తెలిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ తమ పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపే విధంగా తల్లిదండ్రులు చూడాలని కోరారు. ఇంట్లో పిల్లల చదువుపై ధ్యాస పెట్టడానికి సానుకూల వాతావరణం కల్పించాలని ,ఆరోగ్యకరమైన పౌష్టికాహారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేసి వారు ఇంకా బాగా చదువుకునేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతిని వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు జి. వెంకన్న, నరసింహారావు, రామకృష్ణ, నంద, శైలజ ,పద్మ, ఆనందరావు, లక్ష్మి ,శ్రీను, పగిడయ్య, అనంతయ్య, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు





- **తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపింది మాజీ సిఎం కేసీఆర్.**
- **తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ అహోరాత్రులు శ్రమించారు.**
- **రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ. అధ్యక్షుడు కోరుకంటి చందర్.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపింది మాజీ సిఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ అహోరాత్రులు శ్రమించారని రామగుండం మాజీ ఎమ్మెల్యే బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.

తెలంగాణ జాతిపిత తెలంగాణ ఉద్యమ రథసారథి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకల ను శనివారం స్థానిక ప్రధాన చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రామగుండం మాజీ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ఘనంగా నిర్వహించారు.మెడికల్ కళాశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. నిరుపేద విద్యార్థులకు ప్యాకెట్ మని అందించారు. అశ్రమాల్లో అన్నదానం చేసారు.గిఫ్ట్ ఏ స్మైల్ కింద అంతర్గాం మండలం విల్లెజ్ అంతర్గాం గ్రామానికి చెందిన కాంపెల్లి ఎల్లమ్మకు నూతన గృహాన్ని చందర్ అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని ప్రతిగడపకు సంక్షేమ పథకాలు చేరాయని అనడంలో అతిశయోక్తి లేదన్నారు.తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కెసిఆర్ అహోరాత్రులు శ్రమించారని అన్నారు.నీళ్లు నిధులు నియామకాలతో తెలంగాణ రాష్ట్రం దేశంలోని మిగతా రాష్ట్రాల కంటే మొదటి స్థానంలో ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పిన కెసిఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని చందర్అన్నారు పేదింటి పెద్ద కొడుకుగా కెసిఆర్ నిలుస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ తప్పొప్పులను ప్రజల పక్షాన కెసిఆర్ నిలబడి ఉద్యమించాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.కెసిఆర్ జన్మదిన పురస్కరించుకుని రామగుండం నియోజకవర్గం లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా నిరుపేద కు ఇంటిని అందివ్వడం పలు స్వచ్ఛంద సేవాసంఘాల ద్వారా పాకెట్ మనీని అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేసిన కెసిఆర్ నిండు నూరేళ్లు దీవించాలని ఆయన కోరారు. నా చివరి శ్వాస వరకు కెసిఆర్ అడుగుజాడల్లో నడుస్తానని చందర్ అన్నారు.ఈ కార్యక్రమాల్లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్,డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, జడ్పిటిసీ ఆముల నారాయణ, కార్పోరేటర్లు పెంట రాజేష్,ఎన్ వి రమణ రెడ్డి,కల్వచర్ల కృష్ణావేణీ, శ్రీనివాస్,నాయకులు చిప్ప రాజేశం,నడిపెల్లి మురళిధర్ రావు,నూతి తిరుపతి,పీచర శ్రీనివాస రావు,ఆడప శ్రీనివాస్,మేతుకు దేవరాజ్,సింహచలం రత్నకర్,జహిద్ పాషా దాసరి ఎల్లయ్య,పిల్లి రమేష్, గడం నారాయణ,జక్కల తిరుపతి,అదర్సండే సమ్మారావు,అడ్లూరి రాములు, ఇరుగురాళ్ల శ్రావన్,వడ్డెపల్లి క్రాంతి,చింటూ సట్టు, శ్రీనివాస్,సత్తార్ ఖాన్,బుర్ర శంకర్ గౌడ్,ప్రదీప్,స్వప్న లక్ష్మి రమాదేవి సందిప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తీర్ణులు కావాలి

**నోడల్ అధికారి మహ్మద్ పర్వేజ్..**

జఫర్ గడ్, ఫిబ్రవరి17, అక్షరంన్యూస్ : ప్రతి విద్యార్థి ఎంతో క్రమశిక్షణతో, సమయపాలనతో ఈనెల రోజులను సద్వినియోగం చేసుకుంటేనే సత్ఫలితాలు సాధించగలుగుతారని జఫర్ గఢ్ మండల నోడల్ అధికారి మహ్మద్ పర్వాజ్ అన్నారు.పదోతరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన కమిటీ కూనూర్ ఉన్నత పాఠశాలను సందర్శించిన సందర్భంగా జరిగిన సమావేశంలో పర్వాజ్ మాట్లాడుతూ మండలం లోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలను సాధించగలరనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఇంటర్నల్ మార్కుల పరిశీలన టీం లీడర్ మంగు జయప్రకాశ్ మాట్లాడుతూ మండలం లోని పది పాఠశాలలను శుక్రవారం మరియు శనివారం సందర్శించడం జరిగిందని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల ఫార్మేటివ్ అసెస్మెంట్ మార్కులు ఆశాజనకంగా ఉన్నాయన్నారు.వార్షిక పరీక్షలలో కూడా విద్యార్థిని విద్యార్థులు ఎంతో శ్రద్ధగా..జాగ్రత్తగా జవాబులను రాసి ఉత్తమ ఫలితాలను సాధించాలని కోరారు.పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఎంతో క్రమశిక్షణతో మెదులుతూ చదివి ఉత్తీర్ణత సాధించాలన్నారు.మండలం లోని పది పాఠశాలలను శుక్రవారం శనివారం తన టీం సభ్యులైన



పెనుమాటి వెంకటేశ్వర్లు మరియు కాసర్ల రమేష్ బాబు లతో కలిసి మంగు జయప్రకాశ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పలు పాఠశాలల్లో మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో పదోతరగతి చదువు హైస్కూల్ విద్య ఎంతో కీలకమైన దశ అని ఈ దశలో ఎంతో జాగరూకులై ఉండాలి అన్నారు.పాఠశాలల్లో ఫార్మేటివ్ అసెస్మెంట్ రికార్డులను పరిశీలించి మూడు రకాల ప్రొఫార్మాలలో మార్కులు నమోదైనవా లేదా అనే విషయాన్ని అట్టి రికార్డులను పరిశీలించారు.అన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు మరియు సబ్జెక్ట్ ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో విద్యార్థుల సామర్థ్యాలను నమోదు చేశారన్నారు.ఈ రెండు రోజుల పరిశీలనలో హిమ్మత్ నగర్, తమ్మడపల్లి(జీ),జఫర్ గఢ్,తిడుగు,కూనూర్, ఉప్పుగల్ ,తిమ్మంపేట ఉన్నత పాఠశాలలను సాంఘిక సంక్షేమ వెలుగు పాఠశాలను,మోడల్ స్కూలును ,కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# బోనకల్ లో అట్టహాసంగా సేవాలాల్ జయంతి వేడుకలు...





- **సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించడం బంజారాలందరికి**
- **దక్కిన గౌరవం బీపీ నాయక్..**

ఖమ్మం/వైరా ఫిబ్రవరి 17 (అక్షరంన్యూస్)

బంజారాల ఆరాధ్యదైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా మండలంలోని రైతు వేదిక ఆవరణంలో ప్రజా ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటుచేసిన సేవాలాల్ జయంతి ఉత్సవాలు భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేత బీపీ నాయక్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మార్వో, ఆర్ ఐ లక్ష్మణ్, మాజీ సర్పంచ్ సైదా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ మధుబాబు, వైస్ ఎంపీపీ గుగులోత్ రమేష్, మాజీ జడ్పిటిసి కొండ, బిజెపి నేత గుగులోత్ నాగేశ్వరరావు,గిరిజన సంఘ నేతలు గుగులోత్ పంత్, గుగులోత్ కిషోర్ లు పాల్గొన్నారు. మొదటిగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం గిరిజనుల ఆచారం ప్రకారం భోగ్ బండార్ నిర్వహించి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం వారు చూపించిన మార్గం ఆదర్శనీయమని, సేవాలాల్ జయంతి దినోత్సవాన్ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించడం హర్షనీయమని, బంజారాహిల్స్ లో బంజారా భవన్, ట్యాంకు బండి పై సేవాలాల్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని, గిరిజన సమస్యల పరిష్కారానికి స్పెషల్ లోకయుక్త కోర్టును ఏర్పాటు చేయాలని, రిజర్వేషన్లు పకడ్బందీగా అమలు చేయాలని, గిరిజన ఆచార వ్యవహారాలను, సాంప్రదాయాలను కట్టుబాట్లను కాపాడే విధంగా ప్రణాళికలు చేయాలని, గిరిజన ఆలయాల్లో ధూప దీప నైవేద్య కార్యక్రమాల సంఖ్యను పెంచాలని, ఐక్యతతో గిరిజన సమాజం మరింత అభ్యున్నతి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు. సంఘ పెద్దలు, భానోత్ శ్రీను,గుగులోతు రామకృష్ణ, రూప్లా నాయక్, భూక్య సైదులు, బానోత్ శ్రీనివాస రాథోడ్, కోటేశ్వరరావు,గుగులోత్ శ్రీను, భూక్య రమేష్ నాయక్, బాదావత్ సూర్య, వేణు, భూక్య గోపి, ఠాగూర్ వెంకటేశ్వర్లు, గుగులోతు గోపి, దుర్గా, త్రివేణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## భద్రతతో పని చేయాలి



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్ :

గనిలో విధులు నిర్వహిస్తున్నప్పుడు అనుక్షణం భద్రతతో పనిచేయాలని సేఫ్టీ జనరల్ మేనేజర్ కే. గురవయ్య అన్నారు. శనివారం జీ .ఎం సేఫ్టీ రామగుండం రీజియన్ గా అదనపు బాధ్యత స్వీకరించిన కె.హెచ్.ఎన్. గుప్తా, తో కలిసి అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించి, లాంగ్ వాల్ డెవలప్ మెంట్ భద్రత పై తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. భద్రత పై తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. చైర్ లిఫ్టింగ్ సిస్టం ను 87 లెవల్ వరకు తనిఖీ చేశారు. గని లో భద్రత పై తీసుకుంటున్న చర్యలు , ప్రణాళికల గురించి ఏ .పీ. ఏ . జీ .ఎం కే.వెంకటేశ్వర్లు వివరించారు..ఈ సందర్భంగా సేఫ్టీ జి.ఎం మాట్లాడుతూ పని స్థలాలలో అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, భద్రతతో కూడిన విధులు నిర్వహించాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ సందర్బంగా జీ.ఎం సేఫ్టీ రామగుండం గా అదనపు బాధ్యతలను స్వీకరించి మొదటి సారి ఏ.ఎల్.పీ గనికి విచ్చేసిన కే. హెచ్.ఎన్. గుప్తా ని సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏరియా ఇంజినీర్ సీతారామం, ఏరియా సేఫ్టీ అధికారి సి. హెచ్. వెంకట రమణ,ప్రాజెక్ట్ అధికారి కే. నాగేశ్వరరావు,సూపరిండెంట్ ఆఫ్ మైన్స్ కె. జనార్ధన్,ఎస్. ఓ .ఎం. రమేష్ లతోపాటు ఇతర అధికారులు ఉన్నారు.

## మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



జఫర్ గడ్, ఫిబ్రవరి17, అక్షరంన్యూస్ :స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి మాజీ ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపిన కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కడియం కావ్య.ఈ సందర్భంగా డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బిఆర్ఎస్ పార్టీ అదినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి, తెలంగాణ ఉద్యమం చేసి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించినటువంటి గొప్ప నేత కేసిఆర్ అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా గత 9 సంవత్సరాల పాలనలో తెలంగాణని దేశంలో అభివృద్ధి పథంలో నిలబెట్టిన గొప్ప పరిపాలన దక్షకులు కెసిఆర్ అన్నారు.ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన సంగతి ఇప్పటికే తెలంగాణ ప్రజలకు అర్థం అవుతుంది అని అలాగే హామీలు నెరవేర్చడంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు,కడియం యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి రక్తదాతల సమూహసేవలు అభి నందనీయం

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు: ముహమ్మద్ అలీ షబ్బీర్**



కామారెడ్డి జిల్లా/ కామారెడ్డిబీ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 17/ అక్షరం న్యూస్: కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు అభినందనీ యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహా దారు ముహమ్మద్ అలీషబ్బీర్ అన్నారు శ నివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో రక్తదాత ల సమూహం ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేష న్ ఆధ్వర్యంలో తన జన్మదినాన్ని పురస్క రించుకొని తలసేమియా చిన్నారులకొరకు నిర్వహించిన మెగారక్తదాన శిబిరాన్ని విజ యవంతం చేయడానికి సహకరించిన కా మారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్ట ర్ బాలుఅధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్ ప్రధా న కార్యదర్శి గంపప్రసాద్ ఉపాధ్యక్షుడు డా క్టర్ పుట్ల అనిల్ కుమార్ కిరణ్ మొహమ్మ ద్ జమీల్అహ్మాద్ శ్రీకాంత్ రెడ్డిలను ప్రశం సాపత్రాన్ని జ్ఞాపికను అందజేసి అభినందిం చారు అనంతరం ఆయన మాట్లాడుతూ కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని 2007 లో ఏర్పాటు చేసి ఇప్పటివరకు20వేల యూనిట్ల రక్తాన్ని అందజేయడమే కాకుం డాసంవత్సరకాలంలోనే తలసేమియా చి న్నారులకు 2286 యూనిట్ల రక్తాన్ని అంద జేయడం అభినందనీయమని కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు తెలంగాణ రా ష్ట్రానికే ఆదర్శనమని అన్నారు షబ్బీర్ అ లీ జన్మదినం సందర్భంగా తలసేమియా చిన్నారుల కొరకు గత సంవత్సరం189 యూనిట్లను,ఈ సంవత్సరం 336 యూని ట్లను అందజేసినందుకు షబ్బీర్ అలీ ఫౌం డేషన్ కి తలసేమియా సికిల్ సెల్ సొసైటీ అభినందన జ్ఞాపికతో పాటుఅవార్డును కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ ఐ వీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అందజేశారు .

# ప్రభుత్వ పథకాలు అర్పిల ద్వారానే ప్రజల్లోకి వెళ్తాయి..కానీ వారి శ్రమను గుర్తించడం లేదు

- ఆర్పిలకు పది లక్షల ఆరోగ్య భీమ,పది లక్షల ప్రమాద భీమ సౌకర్యం కల్పించి వారికి ఉద్యోగభద్రత కల్పించాలి.
- పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ) ఆర్పిలకు 2023 జూన్ నుండి సెప్టెంబర్ వరకు నెలకు 4,000/- ల చొప్పున,
- 2023 అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు రూ.6,000/- ల చొప్పున పెండింగ్ వేతనాలు ఇచ్చి వారి ఇతర సమస్యలను పరిష్కరించాలి.
- మద్దెల దినేష్.

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:

తెలంగాణ రాష్ట్రంలో సుమారు 6 వేల మంది ఆర్పిలు (రిసోర్స్ పర్సన్స్)లు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా ) పరిధిలో పనిచేస్తున్నారని ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న ఆ ప్రభుత్వాలు ప్రజల కొరకు పథకాలు ప్రవేశ పెడితే అవి ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆర్పిలు ముందు ఉంటారని,వారి శ్రమను గుర్తించ కుండా ఉండటం బాదకరం అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటి అధ్యక్షులు మద్దెల దినేష్ పేర్కొన్నారు.అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ వారిని గతంలో రకరకాల పేర్లతో పిలువబడేవరని 2007వ సంవత్సరము నుండి ఆర్పిలుగా (రిసోర్స్ పర్సన్స్) గా గుర్తించబడ్డారన్నారు.

తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తరువాత గత ప్రభుత్వము 2018లో రూ.4,000/- లు నెలకు గౌరవ వేతనము అమలు చేసిందన్నారు.ఆ తరువాత తేది 26-9-2023 న జీవో నెం. 756 ద్వారా మరో రూ. 2,000/- లు పెంచి రూ.6,000/- లుగా ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.మహిళలలో మహిళా సంఘాల ద్వారా పొదుపు అలవాట్లను నేర్పి,వారికి బ్యాంకుల నుండి,స్త్రీనిధి ద్వారా ఋణాలు ఇప్పించి, 100% శాతం రికవరీలో అర్పీలు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు.ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను ప్రచారము చేయడముతోపాటు,వాటిని అర్హులైన వారికి అందించడములో చాలా కృషి చేస్తున్నారని, ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు తెలియజేసి,తెలియని వారికి అవగాహన కల్పించి పథకాలు అందేలా చేస్తున్న ఆర్పిలు శ్రమను ప్రభుత్వాలు,సంబంధించిన అధికారులు గుర్తించకపోవడం బాదకరం అన్నారు.

అలాగే ప్రభుత్వాలకు అవసరమైన అనేక సర్వేలను చేసి సమగ్రమైన సమాచారాన్ని అందిస్తు ముందుకు వెళు _న్న కాని ఆర్పిలకు ఇచ్చే గౌరవ వేతనాలు వారు తిరగడానికి,ప్రయాణ ఖర్చులకు కూడా సరిపోవడము లేదని వాపోయారు.వారి వాస్తవ పరిస్థితులను పరిశీలించి ఆర్పిలకు న్యాయము చేయవల్సిన అవసరం ఉందన్నారు.పెండింగ్ లోనున్న ఏడు నెలల జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

2023 జూన్ నెల నుండి సెప్టెంబర్ వరకు రూ.4,000/- లు, అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు రూ.6,000/- లు వెంటనే ఇప్పించాలన్నారు.అదే విధంగా ఆర్పిల కుటుంబాల పోషణకు నెలకు రూ.20,000/- ల గౌరవ వేతనము అమలు చేయాలన్నారు.ఆర్పిలకు చెల్లించే వేతనము విఎల్ఆర్, స్త్రీనిధి నిధుల నుండి కాకుండా ప్రభుత్వ పరంగానే బడ్జెట్ కేటాయించాలని ప్రతినెల గౌరవ వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.

ఆర్పిలకు డ్రెస్ కోడ్ అమలు చేసి,పది లక్షల ఆరోగ్య బీమ,పది లక్షల ప్రమాద బీమ సౌకర్యం కల్పించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని దినేష్ డిమాండ్ చేశారు.

# తాళాలు విరగగొట్టి చోరీ చేసే టక్కరి దొంగ ఆట కట్టించిన వికారాబాద్ పోలీసులు





- రాష్ట్రవ్యాప్తంగా అతనిపై 42 కేసులు నమోదు
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి.

వికారాబాద్, ఫిబ్రవరి 17,( అక్షరం న్యూస్ )

తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ గా పెట్టుకొని దోచుకో వడం హాబీగా మార్చుకున్న లేబర్ ఆంజనేయులు. తాళం వేసిన ఇళ్లను గుర్తించి ఈజీగా విరగొట్టి అందిన కాడికి దోచుకోవడం అతని స్పెషాలిటీ. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా ఏడు జిల్లాల్లో 36 చోరీలు చేసి జైలుకు వెళ్లి వచ్చిన ఇంకా చోరి చేయడం మానలేదు. దీంతో వికారాబాద్ జిల్లా సిసిఎస్ పోలీసులు అంతర్ జిల్లా దొంగను పట్టుకొని కటకటాల వెనక్కి పంపించారు. శనివారం వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సీసీఎస్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈనెల 7న వికారాబాద్ జిల్లాలోని నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధి వట్టిమీనపల్లిలో ఒక రైతు ఇంట్లో చోరీ, జిల్లా కేంద్రంలో అస్సాం బేకరీ వద్దఒక ఇంట్లో చోరీ జరిగాయి. ఆ చోరీలపై జిల్లా పోలీసు యంత్రాంగం సీరియస్ గా తీసుకొని కేసులు చేదన కోసం ప్రత్యేక బృందాలతో విచారణ ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో పులుమామిడి గేటు వద్ద సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య,సిసిఎస్ సిబ్బంది,నవాబుపేట ఎస్ఐ భరత్ భూషణ్ సిబ్బంది శనివారం ఉదయం 5 గంటలకు వాహనాల తనిఖీలు చేస్తుండగా యూనిక్రాన్ బైక్ పై వచ్చిన ఒక వాహనదారుడు పోలీసు అధికారులను చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసు తమదైన శైలిలో విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

**జల్సాలకు అలవాటు పడి దొంగగా మారిన లేబర్ మేస్త్రి ఆంజనేయులు**

సూర్యాపేట జిల్లా,హుజూర్నగర్ మండలం, కరక్కాయల గూడెంకు చెందిన ఆంజనేయులు లేబర్ మేస్త్రిగా పనిచేస్తూ జల్సాల కోసం అలవాటు పడి దొంగతనాలకు పాల్పడినట్లు అతని మాటల్లో నిర్ధారించారు. ఆ క్రమంలో ఈనెల 7న రాత్రి నవాబుపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఒట్టి మినపల్లెలో ప్రజలు ఎవరు లేరని గమనించి గ్రామంలో ఒక రైతు ఇంట్లో రాడ్ తో తాళంవిర్గగొట్టి దొంగతనం చేశాడు కొంత డబ్బు, బంగారం అపహరించాడు. రాష్ట్రవ్యాప్తంగా అతనిపై 42 కేసులు నమోదు అయ్యాయనిఎస్పీ తెలిపారు. పోలీసు తనిఖీల్లో పట్టుబడిన నిందుతుని నుంచి మొత్తం ఆరు కేసులలో కలిపి 30.3 తులాల బంగారం, 1.40 కేజీల వెండి,మూడు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వెల్లడించారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన మోమిన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బలవంతయ్య, సిసిఎస్ సిబ్బంది,నవాబ్ పేటఎస్ ఐ భరత్ భూషణ్, సిబ్బందిని,అభినందించి జిల్లా ఎస్పీ కోటిరెడ్డి వారికి రివార్డు ప్రకటించారు.

# ఘనంగా మాజీ సీఎం కెసిఆర్ జన్మదిన వేడుకలు...

మెదక్, బ్యూరో, హత్నూర, ఫిబ్రవరి,17( అక్షరం న్యూస్):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తాలో

బీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..

కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ మండల నాయకులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు ఈ సందర్భంగా ఎంపీపీ వావిలాల నర్సింలు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించింది అని కెసిఆర్ గారి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డ రామచంద్రారెడ్డి బి.వి.శివశంకర్ రావు బుచ్చిరెడ్డి సతీష్,మాహీని శ్రీకాంత్ అంబటి అర్జున్ కిషన్ రావు రాజు ఇబ్రహీం శంకర్ అజీజ్ కిషోర్ అజ్జు సాయిశేఖర్ గౌడ్ నవీన్ గౌడ్ కృష్ణ సురేందర్ రెడ్డి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజాదారణ పొందుతున్న

# అక్షరం టీవీ ఛానల్, అక్షరం దినపత్రిక





### అక్షరం 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:

నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజాదారణ పాఠకుల మెప్పు పొందుతూ అన్ని వర్గాల వారి ఆదరణతో అక్షరం టీవీ ఛానల్ అక్షరం దినపత్రిక ముందుకు దూసుకెళ్తుందని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా సమీపంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకున్న అనంతరం అక్షరం టీవీ ఛానల్ అక్షరం దినపత్రిక 2024 క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ అక్షరం ఎడిటర్ యాకూబ్ పాష పెద్దపల్లి జిల్లా ఇన్చార్జి బ్యూరో గోదావరిఖని ప్రతినిధి సిరిమల్లె మధు వాస్తవాలను నిజాలను నిర్భయంగా రాస్తూ ఎన్నో కుంభకోణాలను బయటకు తీసి ప్రజల్లో అక్షరం దినపత్రికను చదివేలా చేస్తూ అందరి మన్నలతో ముందుకు దూసుకెళ్తోంది అన్నారు.అక్షరం దినపత్రిక ప్రతినిధి సిరిమల్లె మధు,ఆధ్వర్యంలో జరిగిన అక్షరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రామగుండం నగరపాలక సంస్థ మేయర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక రావు,అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ,కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి,పెంట రాజేష్,కల్వచర్ల కృష్ణవేణి,శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు చిప్ప రాజేశం,అడప శ్రీనివాస్, జావిద్ పాషా,సత్తార్ ఖాన్,కేజీ పాషా,మెతుకుదేవరాజ్ నూతి తిరుపతి,లింగయ్య,శ్రావణ్,చింటూ,శ్రీకాంత్,పిల్లి రమేష్,నడిపెల్లి మురళీధర్ రావు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కి ఘనంగా 70వ పుట్టినరోజు వేడుకలు...!





### చెట్టిపల్లీ నరేష్ పటేల్, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బి.ఆర్.ఎస్ శ్రేణులు

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 17 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నాగాయపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా అహర్నిశలు పోరాడుతూ 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు సందర్భంగా వేడుకలను జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామశాఖఅధ్యక్షులు కచ్చు పరశరములు,తాజా మాజీ సర్పంచ్ తంపుల సుమన్ బి ఆర్ ఎస్ నాయకులు చెట్టిపల్లీ నరేష్ పటేల్,కోరే తిరుపతి, సూర మల్లయ్య,గుంట బాలయ్య,శ్రీను,చెట్టిపల్లి తిరుపతి, సాయి కుమార్,నాగరాజు,భూమయ్య,రవిజంగం చందు, బండి రాజు,రొండి నవీన్, ఏనుగుల శ్రీకాంత్,కోరే ప్రశాంత్, బండారి బీరయ్య,కొల్లూరి పర్షయ్య,మాసం రాజేశం గ్రామ ప్రజలు,కేసీఆర్ అభిమానులు, రైతులు, యువకులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# చై, పల్లవి కెమిస్ట్రీ సూపర్ అంటున్న ఫ్యాన్స్

ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)

అసలే వేలెంటైన్స్ డే... సినీ సర్కిల్స్ నుంచి ఎవరు ఎలాంటి కంటెంట్ రిలీజ్ చేస్తారా? అని యూత్ వెయిటింగ్. అలాంటివారందరికీ ఫుల్ మీల్స్ పెట్టేసింది తండేల్ టీమ్. బుజ్జి తల్లీ అంటూ నాగచైతన్య రిలీజ్ చేసిన తండేల్ రీల్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. చై, పల్లవి కలిసి చేసిన ఈ రీల్ గురించి స్పెషల్ డిస్కషన్ షురూ అయింది. తండేల్ గ్లింప్స్ విడుదలైనప్పుడే సూపర్‌డూపర్ సక్సెస్ టాక్ తెచ్చుకుంది. నెట్టింట్లోనూ





బోలెడన్ని రీల్స్ కనిపించాయి. అసలే వేలెంటైన్స్ డే... సినీ సర్కిల్స్ నుంచి ఎవరు ఎలాంటి కంటెంట్ రిలీజ్ చేస్తారా? అని యూత్ వెయిటింగ్. అలాంటివారందరికీ ఫుల్ మీల్స్ పెట్టేసింది తండేల్ టీమ్. బుజ్జి తల్లీ అంటూ నాగచైతన్య రిలీజ్ చేసిన తండేల్ రీల్ ఇన్‌స్టంట్‌గా వైరల్ అవుతోంది. చై, పల్లవి కలిసి చేసిన ఈ రీల్ గురించి స్పెషల్ డిస్కషన్ షురూ అయింది.తండేల్ గ్లింప్స్ విడుదలైనప్పుడే సూపర్‌డూపర్ సక్సెస్ టాక్ తెచ్చుకుంది. నెట్టింట్లోనూ బోలెడన్ని రీల్స్ కనిపించాయి. వాటన్నిటినీ చూసి ఫిదా అయిన చై, సాయిపల్లవి తమ ఓన్ రీల్‌ని వేలెంటైన్స్ డే రోజు పోస్ట్ చేశారు. హైదరాబాద్‌లో నాగచైతన్య , ఫారిన్ కంట్రీలో సాయిపల్లవి... ఉన్న చోట ఉంటూనే చేసిన ఈ రీల్ ఇప్పుడు యూత్‌ని ఫిదా చేస్తోంది.తండేల్ అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుంచే చై, సాయిపల్లవి జోడీ మీద, వాళ్ల ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ మీద ఫుల్ హోప్స్ పెట్టుకున్నారు జనాలు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో జరిగే ప్రేమకథతో తండేల్ తెరకెక్కుతోంది. ఆల్రెడీ ఈ ఇద్దరూ కలిసి చేసిన లవ్‌స్టోరీని గుర్తుచేసుకుంటున్నారు ఫ్యాన్స్.నాగచైతన్య, సాయిపల్లవి జంటగా చేసిన లవ్‌స్టోరీని మరిపించేలా తండేల్ ఉంటుందన్నది మొదటి నుంచీ వినిపిస్తున్న మాట. దానికి తోడు వీరిద్దరికీ మధ్య సమ్ థింగ్ సమ్‌థింగ్ నడుస్తోందంటూ చెవులు కొరుక్కునేవాళ్లు కూడా లేకపోలేదు. ఆల్రెడీ వినిపిస్తున్న ఇలాంటి గాసిప్స్ కి బలం చేకూర్చేలా ఈ రీల్ ఉందన్నది నెట్టింట్లో ఊపందుకున్న మాట. సామ్ నుంచి విడిపోయాక, చైతూ రిలేషన్‌షిప్స్ గురించి రకరకాల వినిపించాయి. చైతన్య వాటి గురించి ఎప్పుడూ స్పందించలేదు. అయితే, వేలంటైన్స్ డేకి రిలీజ్ అయిన ఈ రీల్ చూసిన వారు మాత్రం, తండేల్ ప్రమోషన్‌కి ఆ కాన్సెప్ట్ ని భలే వాడుకున్నారే అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## సామాజిక న్యాయం దక్కడానికి కుల జన గణన తిరుగులేని అస్త్రం ఐలయ్య యాదవ్



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)

శాసన సభలో సమగ్ర కుల జన గణన తీర్మానానికి ఆమోదం చరిత్రాత్మక ఘట్టం అని ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలోశనివారం కొలనూరు గేట్ దగ్గర విలేకర్ల తో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాల్లో వెనుకబడిన తరగతులకు సమన్యాయం, సామాజిక న్యాయం దక్కడానికి ఈ కుల జన గణన తిరుగులేని అస్త్రం అవుతుంది అని అన్నారు. అసెంబ్లీలో 1986 లో బీసీ కుల గణన చేపట్టడం జరిగింది అని ఆప్పటి నుండి ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి బీసీ కులగనన చేయలేదు అని అన్నారు.శాసన సభలో సమగ్ర కుల జన గణన తీర్మానానికి ఆమోదం చరిత్రాత్మక ఘట్టం అని కొనియాడారు. రాష్ట్రంలో బీసీ జనాభా లెక్క తేల్చాలన్న ప్రజా ప్రభుత్వ నిర్ణయం అని అన్నారు.బడుగు బలహీవర్గాల బాగోగుల కోసం కృషి చేసి అసెంబ్లీ లో ఆమోదం అయ్యేలా ముందు ఉండి నడిపించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి మరియు పెద్దపల్లి శాసన సభ్యులు విజయరామణారావు కి కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో కాసారపు ఐలయ్య , కాసారపు శ్రీనివాస్ , గుండేటి కృష్ణస్వామి , గాజుల శివశంకర్ , మారావేణి రామస్వామి ,గాజుల కృష్ణ , అంబుల మల్లయ్య , కోమల్ల మధుసూదన్ , వెలుపుల కృష్ణస్వామి , తుమ్మల బాపు , గుండేటి శ్రీకాంత్ , వెలుపుల లచ్చన్న తదితరులు పాల్గొన్నారు

## క్లాసిక్ టైటిల్‌తో వచ్చేస్తున్న అల్లరోడు



ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)

క్లాసిక్ టైటిల్ వైపు కన్నేయాలంటేనే చాలా మంది హీరోలు ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తుంటారు. కానీ అల్లరి నరేష్ మాత్రం.. అది నాదే.. నాకోసమే అప్పుడు ఆ టైటిల్ పెట్టారేమో అన్నట్లు వాడేస్తుంటారు. తాజాగా మరో క్లాసిక్ టైటిల్‌తో వచ్చేస్తున్నారు అల్లరోడు. అన్నట్లు సీరియస్ లకు బ్రేక్ ఇచ్చి.. కామెడీ వైపు అడుగేస్తున్నారీయన. మరి నరేష్‌లో ఈ మార్పుకు కారణమేంటి..? అల్లరి నరేష్‌ను ఇలా చూడ్డం కంటే.. కామెడీ రోల్స్‌లో చూడ్డానికే ఎక్కువగా ఇష్టపడుతుంటారు ఆడియన్స్. ఆయన సీరియస్ రోల్స్ కూడా ఇరగదీస్తారు.. అందులో ఎలాంటి అనుమానం లేదు. ఆల్రెడీ ప్రూవ్ చేసుకున్నారు కూడా.కానీ నరేష్‌లో ఉండే నవ్వుల్ని మాత్రం మిస్ అవ్వకూడదనుకుంటున్నారు ప్రేక్షకులు. అందుకే కొన్నాళ్లు సీరియస్ లకు బ్రేక్ ఇచ్చి.. మళ్లీ కామెడీ వైపు అడుగులేస్తున్నారు.. పాత నరేష్‌ను బయటికి తెస్తున్నారు.రెండేళ్ల కింద నాందీతో సీరియస్ టర్న్ తీసుకున్న నరేష్.. తర్వాత మారేడుమిల్లి నియోజకవర్గం, ఉగ్రం లతో వచ్చారు. ఈ మధ్యే నా సామిరంగాలోనూ నవ్విస్తూనే.. ఏడిపించారు నరేష్. ప్రస్తుతం సోలో బ్రతుకే సో బెటర్ ఫేమ్ సుబ్బు దర్శకత్వంలో బచ్చల మల్లిలో సీరియస్ రోల్ చేస్తున్నారు.తాజాగా అంకం మల్లి దర్శకత్వంలో ఆ ఒక్కటి అడక్కు చేస్తున్నారు నరేష్. దీని టీజర్ విడుదలైందిప్పుడు.పెళ్లి కాన్సెప్ట్‌తో ఆ ఒక్కటి అడక్కు వస్తుంది. టీజర్‌తోనే లో ఎంటర్‌టైన్మెంట్‌కు ఢోకా ఉండదని అర్థమవుతుంది.గతంలోనూ పాత టైటిల్స్ బాగా వాడుకున్నారు నరేష్. ఈ చిత్రంలో ఫరియా అబ్దుల్లా హీరోయిన్. బంగారు బుల్లోడు, యముడికి మొగుడు, అహ నా పెళ్లంట లాంటి క్లాసిక్ టైటిల్స్‌తో లు చేసారు నరేష్. ఇప్పుడు వాళ్ల నాన్నగారి ఆ ఒక్కటి అడక్కు టైటిల్ వాడుకుంటున్నారు. మరి ఇదెలా ఉండబోతుందో చూడాలి.

## ఒకే పాత్రతో 'నేటి భారతం' సినిమా..

ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్)



ఒకే పాత్రతో%ూ%సామాజిక సందేశంతో రూపొందిన నేటి భారతం సినిమాలు భరత్ పారేపల్లి దర్శకత్వంలో డా.యర్రా శ్రీధర్ రాజు నటిస్తూ నిర్మించారు. ప్రస్తుతం సెన్సార్ కార్యక్రమాలు జరుపుకుంటోన్న ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా నటుడు, నిర్మాత డా. యర్రా శ్రీధర్ రాజు మాట్లాడుతూ%ూ--%కరోనా తర్వాత వచ్చిన ఆర్థిక, సామాజిక స్థితి గతులపై ఈ సినిమా ఉంటుంది, ముఖ్యంగా పాలసీ మేకింగ్ తో పాటు ఆ పాలసీల వెనకాల రాజకీయ నాయకులు స్వార్థాలు, వాటి అమలు తీరు ఇలా పలు సోషల్ ఇష్యూస్ పై మా 'నేటి భారతం' సినిమా చేశామని అన్నారు.

కీర్తి శేషులు పెద్దాడమూర్తి ఈ సినిమాకి అద్భుతమైన మాటలు, పాటలు అందించారని, ఇందులో నేను జర్నలిస్ట్ పాత్రలో నటించానని అన్నారు. దీనికి తెరవెనుక హీరో దర్శకుడు భరత్ పారేపల్లి. తనతో నేను విద్య, వైద్యం మీద మేరాభారత్ మహాన్ అనే సినిమా చేశాను. దానికి మంచి పేరొచ్చింది. అందులో నేను మంచి పాత్రలో నటించా. ఆ ఇన్ స్పిరేషన్ తో ఒకే పాత్రతో నేటి భారతం సినిమా చేశాను. ఈ సినిమాలో ఏపీ రాజధాని ఇష్యూతో పాటు, విశాఖ స్టీల్ ప్లాంట్ లాంటి సున్నితమైన అంశాల గురించి కూడా చర్చించాము. ఏ వ్యక్తిని కించపరచకుండా కేవలం పాలసీ మేకింగ్ గురించి మాత్రమే మా సినిమాలో చూపించామని, జర్నలిస్ట్ అంకితభావం, తెగింపు మా సినిమాలో చూపిస్తున్నామన్నారు. దర్శకుడు భరత్ పారేపల్లి మాట్లాడుతూ నేటి భారతం చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నా, శ్రీధర్ రాజు అద్భుతమైన పెర్ఫార్మెన్స్ చేశారు అన్నారు.

## పొంగులేటి ఇంట వేడుకకు సర్వం సిద్ధం.



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 17/ అక్షరంన్యూస్ :** రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కుమారుడు లోహిత్ రెడ్డి వివాహం ఇటీవల దుబాయ్ లో ఘనంగా జరిగింది. రిసెప్షన్ న్ని నారాయణపురం గ్రామంలో ఆదివారం నిర్వహిస్తున్నారు. సుమారు 70 ఎకరాల స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నారు. వేడుకకు నాయకులు అధికారులు వీఐపీలు రానుండడం తో రిసెప్షన్ జరిగే ప్రాంతమంతా భద్రత కట్టుదిట్టం చేశారు?.

## విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరచాలి

**- రూరల్ సీఐ రాజిరెడ్డి**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఫిబ్రవరి 17 /అక్షరం న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రూరల్ సీఐ రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉండాలని అన్నారు. పిల్లల ముందు తల్లిదండ్రులు మత్తు పదార్థాలు సేవించరాదని తెలియజేశారు. చెడు వ్యసనాలకు బానిసై విద్యార్థులు బంగారు భవిష్యత్ నాశనం చేసుకోకూడదని అన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే చదువు ఉండాలని చదువుల ద్వారానే ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయిని పొందుతారని తెలిపారు. విద్యార్థులు గురువులను తల్లిదండ్రులను గౌరవించినవారు సమాజంలో మంచి స్థాయిని పొందుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ పల్లె నరసింహారావు గ్రామ పెద్దలు కాలంగి మోహన్ రావు ప్రతాపనేని రఘు ప్రతాపనేని వెంకటేశ్వరరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ లో మెరిసిన కొత్తగూడెం ఆర్చిడ్స్ విద్యార్థిని సిమ్రా




**ఖమ్మం జిల్లా /జడ్పీ సెంటర్ /ఫిబ్రవరి.17/ అక్షరం న్యూస్:** ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ కొత్తగూడెం కు చెందిన ఆర్చిడ్స్ లో 6వ తరగతి చదువుతున్న సిమ్రా నూర్ ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ జిల్లా పెయింటింగ్ విభాగంలో మొదటి బహుమతి సాధించింది.గత నెల ఖమ్మం లో జరిగిన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ పెయింటింగ్ విభాగంలో సిమ్రా వేసిన పెయింటింగ్ కు మొదటి బహుమతి లభించింది. శనివారం ఖమ్మం పట్టణ భక్త రామదాసు కళాక్షేత్రం లో జరిగిన ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ లో జరిగిన సన్మాన కార్యక్రమంలో నిర్వాహకులు సిమ్రా ను సన్మానించి మెమెంటో తో పాటు ప్రశంసా పత్రాన్ని అందించారు.

## మల్లికార్జున స్వామి సన్నిధిలో కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు



**ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎందుకు ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక అర్చనలు అభిషేకాలు నిర్వహించిన టిఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా యువత మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కేసీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ నాయకులు పోలోజు రమేష్,చింతం మొగిలి,చింతం వెంకటస్వామి,రాచర్ల కుమార్,గడ్డం శ్యామ్,మద్దురి కుమారస్వామి,గడ్డం అజయ్,వినయ్,సతీష్, సాగర్, మధు,అనిల్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ కేటుగాళ్లు చాలా ముదుర్లు...



**కరీంనగర్, తిమ్మాపూర్ ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):** మానకొండూర్ మండలం గంగిపెల్లికి చెందిన గుడిసెల రమేష్, వెంకటేష్ అనే ఇద్దరు అన్నదమ్ములు తమను ప్రేమించి పెళ్ళి చేసుకుని సంవత్సర క్రితం నుండి కనిపించకుండా మొఖం చాటేసి ఇప్పుడు వేరే అమ్మాయిలను పెళ్ళి చేసుకుని తమను మోసం చేశారని ఆరోపిస్తూ ఇద్దరు మహిళలు గంగిపల్లిలోని తమ భర్తల ఇంటివద్ద ఆందోళన చేపట్టారు. బాధితుల కథనం ప్రకారం గంగిపల్లి గ్రామానికి చెందిన గొడిశాల వెంకటేష్ హైదరాబాద్ లోని మియాపూర్ లో నివసిస్తున్న సమయంలో భర్తను కోల్పోయి అక్కడే ఉపాధి పొందుతూ తన కొడుకును పోషించుకుంటూ జీవనం సాగిస్తున్న కర్ణాటకకు చెందిన ఇటుక రాధికను ప్రేమిస్తున్నానని వెంటబడి రాధిక ససేమిరా అన్నా కూడా రెండేళ్ల పాటు తన చుట్టూ తిరుగుతూ తప్పకుండా పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి, చివరకు ఆమెతో సహజీవనం చేసి ఏడాది క్రితం నుండి వెంకటేష్ కనిపించకుండా పోవడంతో రాధిక మియాపూర్ పోలీస్ స్టేషన్ లో వెంకటేష్ పై ఫిర్యాదు చేశానని తెలిపింది. గతంలో కూడా వెంకటేష్ కోసం గంగపెల్లికి వస్తే తనను సఖీ సెంటర్ కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారని, తన తల్లి తండ్రి వచ్చినా, వెంకటేష్ కుటుంబ సభ్యులు ఎవరూ రాలేదని ఆ తరువాత కూడా తనకు న్యాయం జరగలేదని రాధిక తెలిపింది. తనతో సహజీవనం చేసినప్పుడు వెంకటేష్ రూ.10 లక్షలు తనవద్ద తీసుకున్నాడని అవి కూడా తిరిగి ఇవ్వలేదని, తనకు తెలుగు రాదన్న విషయం తెలిసి ఓ పేపర్ పై తెలుగులో విషయాన్ని రాసి తనతో సంతకాలు చేయించాడని ఆమె ఆరోపించింది. తనతోనే జీవితాంతం కలిసి ఉంటానని చెప్పిన వెంకటేష్ గంగిపెల్లికి వచ్చి మరో పెళ్లి చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో తనకు దిక్కు మొక్కు లేకుండా పోయిందని, తాను ఇచ్చిన 10 లక్షలకు బదులు 5 లక్షలు తిరగి ఇస్తానని, తన జీవితంలోకి రాకూడదని వెంకటేష్ అంటున్నాడని తాను అతనితో కలిసి జీవనం సాగిస్తాను కానీ దూరంగా మాత్రం ఉండనని శనివారం గంగిపెల్లి లోని వెంకటేష్ ఇంటి వద్దకు వచ్చి ఆందోళన చేస్తున్న తనపై వెంకటేష్ తల్లిదండ్రులు దాడికి దిగినట్టుగా రాధిక ఆరోపించింది. ఇక వెంకటేష్ సోదరుడైన రమేష్ దాదాపు పదేళ్ల క్రితం మొనే చంద్రకళ అనే యువతిని ప్రేమించి కొంతకాలం కరీంనగర్ లో తనతో కలిసి జీవించాడని, తాను గర్భం దాల్చే అవకాశం లేదని తెలిసి, మరోకరిని పెళ్లి చేసుకుని తన జీవితాన్ని అంధకారంలోకి నెట్టేశాడని చంద్రకళ తెలిపింది. ఇద్దరం కలిసి ఉన్నప్పుడు రమేష్ నావద్ద డబ్బులు కూడా తీసుకున్నాడని చివరకు తాను గంగిపెల్లిలో జిరాక్స్ సెంటర్ పెట్టుకుని జీవనం సాగిస్తున్నానని మానకొండూరు పోలీస్ స్టేషన్ లో కూడా రమేష్ పై కేసు నమోదు చేశానని అయితే తాను పెట్టిన కేసు విత్ డ్రా చేసుకోవాలంటూ రమేష్ తన వద్దకు తరుచూ వస్తున్నాడని తనను ప్రేమించి పెళ్లి చేసుకుని, డబ్బులు తీసుకుని మోసం చేసిన రమేష్ తనకు న్యాయం చేసే వరకు తాను కూడా ఆందోళన కొనసాగిస్తానంటూ చంద్రకళ ఆవేదన వ్యక్తంచేసింది. విషయం తెలుసుకున్న మానకొండూర్ పోలీసులు అక్కడకు చేరుకుని అన్నదమ్ముల ఇద్దరిపై కూడా ఇప్పటికే పోలీసు కేసులు నమోదు చేసినందున నిందితుల ఇండ్ల వద్దకు వెల్లి నిరసనలు చేపట్టకూడదని పోలీసులు బాధితురాళ్ళకు సర్దిచెప్పారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడునిగా ప్రతాప రామకృష్ణ




**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్) :** గంభీరావుపేట మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా నియామకం అయి మొదటి సారిగా మండల కేంద్రానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామన్న కృష్ణను మండల కార్యకర్తలు నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్,అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ,రాష్ట్ర ఓబిసి నాయకులు మాజీ సెస్ డైరెక్టర్ కొక్కు దేవేందర్ యాదవ్,ఎంపీటీసీ రజేందర్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు పత్తి స్వామి,రాజు గౌడ్,రవి గౌడ్,సర్వోత్తమ్ రాజిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ కాంత్ యాదవ్,ఉపాధ్యక్షులు మద్దుల రజిరెడ్డి, బీజేవైఎం జిల్లా నాయకులు పెద్దూరి పరశురాం గౌడ్, శ్రావణ్ యాదవ్, కిషన్ రావు,విగ్నేష్ గౌడ్,కోడె రమేష్, మల్లేష్ యాదవ్, గుర్రం నాగరాజు గౌడ్, దుర్గేష్ యాదవ్,మండ్ల లక్ష్మణ్,అన్వర్, గణేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ 70వ జన్మదిన వేడుకలు

**- తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలి**
**- మండల బిఆర్ఎస్ నాయకులు**




**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్) :** గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ చౌక్ వద్ద జడ్పీటిసి.ఎంపిపి.ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు,కేక్ కట్ చేసి కెసిఆర్ కి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకులకు,తెలంగాణ రాష్ట్ర సాధకులు,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమైందని అన్నారు,దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని కొనియాడారు.కెసిఆర్ గారి నిరాహార దీక్ష, పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని గుర్తు చేశారు.అన్ని గ్రామాలు అభివృద్ధి సాదించాయని అన్నారు.కెసిఆర్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో,ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# బిఎంఎస్ తెలంగాణ రాష్ట్ర 4వ త్రైవార్షిక మహాసభలు ప్రారంభం






**- కార్మికుల న్యాయమైన సమస్యలు బిఎంఎస్ తోటే పరిష్కారం పలువురు వక్తలు**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:** భారతీయ మజ్దూర్ సంగ్ తెలంగాణ రాష్ట్ర 4వ త్రై వార్షిక మహాసభలు శనివారం 17 18 ఆదివారం రెండు రోజులు గోదావరిఖని శారద నగర్ లోని సరస్వతి శిశు మందిర్ ప్రాంగణంలో శనివారం ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలో బిఎమ్ఎస్ ఆల్ ఇండియా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ సురేందర్ పాండే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బి రవీందర్ రాజు వర్మ ఆల్ ఇండియా బి ఎం ఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ మల్లేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి రామ్ రెడ్డి దక్షిణ మధ్య క్షేత్ర ఇంచార్జ్ దొర రాజు ఆర్ఎస్ఎస్ రాష్ట్ర కార్యవర్గ కాసం రమేష్ జి బి ఎం ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జె రామ్మోహన్ బిఎంఎస్ సంగ్ ప్రభావిత తిరుమల్ జి ఆల్ ఇండియా బి ఎం ఎస్ ఈ డి ఏ రవిశంకర్ బిఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులు రవీందర్ సుధీర్ మహిళా కార్యదర్శి విష్ణువందన భూలోకేశ్వరి ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ బీడీ సంఘం కలర్ శ్రీనివాస్ పెద్దపల్లి జిల్లా బిఎంఎస్ అధ్యక్షులు బూర్ల లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి కంది శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బిఎంఎస్ ప్రతినిధులు డెలిగేట్లు ఈ మహాసభలో పాల్గొన్నారు ఈ మహాసభలకు మధ్యప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఐఏఎస్ పరికిపళ్ళ నరహరి పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**- ఎస్సై మహేందర్..**



జఫర్ గడ్, ఫిబ్రవరి17, అక్షరంన్యూస్ : జనగామ జిల్లా జఫర్గడ్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ పదవ తరగతి రాయబోతున్నటువంటి విద్యార్థులను ప్రోత్సహించడం కోసం గాను వారికి పరీక్షా సామాగ్రి అయినటువంటి ప్యాడ్స్, పెన్నులను వారు సహృదయంతో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరారు. అదేవిదంగా ప్రతి విద్యార్థి తప్పకుండా గురువులను తల్లిదండ్రులను గౌరవించడం అలవర్చుకోవాలి. విద్యార్థులు చిన్నప్పటినుంచి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం కోసం పట్టుదలతో ముందుకు వెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ రెడ్డి,మరియు ఉపాధ్యాయ బృందం ప్రతాపరెడ్డి,వేణు గోపాల్, శ్రీలత, సుస్మిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్




**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఫిబ్రవరి.17/అక్షరం న్యూస్ :** ఏఐవైఎఫ్ (అఖిల భారత యువజన సమాఖ్య) 2024 క్యాలెండర్ ను భద్రద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతరం ఆరోగ్యం మరియు భవిష్యత్తు దృశ్యా చెడు అలవాట్లకు మత్తు ద్రవ్యాలకు బానిసలు కాకుండా యువతకు చైతన్యం పరిచే కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయకార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె.ఖయ్యూం ,ఏఐవైఎఫ్ నాయకులు బానోత్ శ్రీనివాస్ నాయక్, రణధీర్, సన్నీ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 17, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణంలో శనివారం రోజు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సంధర్భంగా ఎం.పీ.పీ బాలాజీ రావు పాల రామారావు మాట్లాడుతూ కే.సి.అర్. సేవలకు కొనియాడారు.తమ పాలన కాలం లో బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టీ ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని కే.సి.అర్. పొందారని గుర్తు చేశారు. ప్రజల దీవెన లతో కే.సి.అర్. దినదినాభివృద్ధి చెంది ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెరాస నేతలు రమణ, బుర్ర శ్రీనివాస్ గౌడ్, భూమేశ్,సురా శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.17/అక్షరం న్యూస్:** జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలను జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి మోరే భాస్కర్ రావు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, చుంచుపల్లి మండల పరిషత్ అధ్యక్షురాలు బాదవత్ శాంతి, కొత్తగూడెం అగ్రికల్చర్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, కొత్తగూడెం మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, జిల్లా అధికార ప్రతినిధి అన్వర్, కోనేరు నాగేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షులు బండి రాజు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఎండి హుస్సేన్, ముత్యాల రాజేష్ మైనార్టీ నాయకులు ఇమ్రాన్, మధుసూదన్, బాదావత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆదివాసి టీచర్ ఫెడరేషన్ గంగారం మండల నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని ఆదివాసి టీచర్ ఫెడరేషన్ తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా అధ్యక్షులు సిద్ధబోయిన బిక్షం అన్నారు. శనివారం నాడు గంగారం మండల కేంద్రంలో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తదనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ మండల అధ్యక్షులుగా సుంచ మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ఈసం శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా వాసం రామ్మూర్తి, పినబోయిన సరిత, సహాయ కార్యదర్శిగా బంగారి అనసూర్య, వాసం లక్ష్మి, కోశాధికారిగా మద్దెల రాఘవులు, జిల్లా కమిటీ సభ్యులుగా ఈసం అమర్నాథ్, ఈసం రమేష్, మహిళా జిల్లా కార్యదర్శిగా జారే సత్యవతి, అలెం విజయ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు సిద్ధబోయినన బిక్షం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ యొక్క ఎన్నికల పరిశీలకులుగా బిజ్జా సుదర్శన్, ఎన్నికల ఇంచార్జ్ గట్టి సమ్మయ్య ఈకార్యక్రమంలో టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురి కాకుండా కాపాడండి

**-పదవ వార్డ్ కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ అధికారులకు విజ్ఞప్తి**



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):** సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పదవ వార్డ్ చిన్న బోనాల భూపతి నగర్ స్మశాన వాటిక స్థలములో రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంకటస్వామి అతని అనుచరులతో రాత్రి వేళలో స్మశాన వాటిక స్థలములో కనీలు వేసి కబ్జా చేయాలని ప్రయత్నం చేస్తున్నారని చిన్న బోనాల పదవ వార్డ్ బిజెపి కౌన్సిలర్ బోల్గం నాగరాజు గౌడ్ భూపతి నగర్ కాలనీవాసులు ఆరోపించారు. భూపతి నగర్ కాలనీవాసులు గత వంద సంవత్సరముల తాత ముత్తాతల నుండి స్మశాన వాటిక స్థలాన్ని ఉపయోగించుకుంటున్నారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేటి రామారావు, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, పాలకవర్గం మొదలగు అధికారులు స్మశాన వాటిక స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలని స్థానిక కౌన్సిలర్ తో పాటు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు.

# మిడ్ మానేరు ప్రాజెక్టు మొదలు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం..

**౦వేములవాడ వెనుకబాటుకు కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వం.**

**౦ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఫిబ్రవరి - 17 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. మిడ్ మానేరు ప్రాజెక్టు మొదలుపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తయ్య సమయానికి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. మిడ్ మానేరు డ్యాం పూర్తి కావడంవలనే మీరు రంగనాయక సాగర్ 10 ప్యాకేజీకి, మల్లన్న సాగర్ 10 ప్యాకేజీకి నీళ్లు తీసుకపోగలిగారని అన్నారు.సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నా లగ్గం ఇక్కడే వేములవాడ రాజన్న సన్నిధిలో అయిందని రాజన్న గుడిమెట్లపై మిడ్ మానేరు డ్యాంలో ముంపునకు గురైన నిర్వాసితులకు ఆశల పల్లకిలో డబుల్ బెడ్ రూమ్ కి 5లక్షల 4 వేలు ఇస్తామని చెప్పి ముంపు గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చి ఆ హామీని అమలు చేయని ఘనత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కింది. ముంపు గ్రామాల ప్రజలకు పరిశ్రమలు తీసుకొస్తామని చెప్పి ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. ముంపు గ్రామాల నిర్వాసిత ప్రజల పడుతున్న కష్టాలు తెలుసుకోవడానికి ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పిసిసి అధ్యక్షుని హోదాలో పాదయాత్ర చేస్తున్న సమయంలో ముంపు గ్రామాల పరిధిలో నిద్ర చేసి అక్కడి ప్రజలకు ధైర్యాన్ని నింపారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముంపు గ్రామాల ప్రజల కష్టాలు తెలిసినవాడిగా ఇక్కడి ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు కింద 5 లక్షల 4 వేల తో పాటు పరిశ్రమలను కూడా



ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. వరద కాలువను కట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పదో ప్యాకేజీ పూర్తయింది 11వ ప్యాకేజీ పూర్తయింది కానీ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్నటువంటి అప్పర్ మానేరు 9వ ప్యాకేజీ మాత్రం నేటి వరకు పూర్తి కాకపోవడం శోచనీయమన్నారు. చాలామంది రాజన్న సిరిసిల్ల జిల్లాకు నిధులు వచ్చాయని అంటున్నారు.కానీ ఎంతమంది పోరాటం చేయడం వల్ల జిల్లా కేంద్రం ఏర్పడిందని జిల్లా కేంద్రానికి రావాల్సిన ఆఫీసులు, కాలేజీలు వచ్చాయని అదనంగా ఏమీ రాలేదని అన్నారు. మల్కాపేట రిజర్వాయర్ కట్టారు కానీ కాలువలను ఇప్పటివరకు నిర్మించలేదని, కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ ను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కథలాపూర్ మేడిపల్లి భీమారం మండలాల్లో 2018 ఎన్నికలకు ముందు ఇక్కడి రైతంగానికి ఉపయోగపడే కలికోట సూరమ్మ చెరువును పూర్తి చేసి 43000 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పి ఇసుక కుప్పలు పోసారే తప్ప ఎన్నికల అయిపోగానే తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో బలగం సినిమాలోని పాట చిత్రీకరణ పై చర్చ జరిగినప్పుడు అప్పుటి మంత్రి కేటీఆర్ కోనరావుపేట మండలానికి గోదావరి నీరు తెచ్చామని పచ్చటి పొలాలల్లో పాట చిత్రీకరణ జరిగినట్టు చెప్పారని కానీ కోనరావుపేట మండలానికి గోదావరి జిల్లాలో వచ్చిన దాఖలాలు లేవన్నారు. కోనరావుపేట మండలాన్ని కోనసీమగా మార్చుతా అన్న హామీ ఉత్త మాటగానే మిగిలిపోయింది అన్నారు. శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు మొదటి ప్రాధాన్యత క్రమంలో పెట్టిన సందర్భంగా గతంలో పనిచేసిన వారికి నిధులు విడుదల కావాల్సిన అవసరం ఉందని,నిధులను వెంటనే విడుదల చేసి పనులు పూర్తయితే 43 వేల ఎకరాలకు నియోజకవర్గ పరిధిలో మొత్తం 91 వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని ఈ ప్రాజెక్టును మొదటి ప్రాధాన్య క్రమంలో పెట్టిన సందర్భంగా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఏసిపి

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:** సమ్మక్క సారలమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు,కమిటీ సభ్యులు సహకరించాలని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ అన్నారు.శనివారం గోదావరిఖని 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గోదావరి బ్రిడ్జి వద్ద ఉన్న సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణం, పరిసరాలను,స్నానాల ఘాట్ ప్రాంతం ను ఏసిపి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. సమ్మక్క సారలమ్మ జాతర కు వేలల్లో భక్తులు హాజరై మొక్కులు సమర్పించుకుంటారని జాతరకు అధిక మొత్తంలో భక్తులు రావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయని అలాగే ప్రమాదాలు సైతం ఉంటాయి పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జాతరలో ఇబ్బందులు లేకుండా జాతర లో రాకపోకలలో ఇబ్బందులు లేకుండా చూడాలని ముఖ్యంగా గద్దెల వద్ద భక్తులు వచ్చి వెళ్లే దారులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని వాలంటీర్లను పెద్ద మొత్తంలో ఏర్పాటు చేయాలని ఇబ్బందులు తలెత్తితే ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందిస్తూ ఉండాలని లైటింగ్,మంచినీరు,వైద్యంసహాయం, వ్యాపార సముదాయం తదితర వాటిని పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు ముఖ్యంగా మూడు రోజులు అధిక రద్దీ ఉంటుంది కాబట్టి భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని,పోలీస్ బృందాలు




ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉంటాయని సూచించారు ప్రశాంతంగా జాతర జరిగేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

# తండ్రిని చంపిన తనయుడు... నిందితుడు అరెస్ట్

**పెద్దపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 17 అక్షరం న్యూస్:** మద్యానికి అలవాటు పడి, ఇంటికి రాకుండా కుటుంబ సభ్యుల బాగోగులు చూసుకోవడం లేదని తండ్రి పై కక్ష పెంచుకొని కత్తితో పొడిచి చంపిన కుమారుడిని 24 గంటల వ్యవధిలో పట్టుకున్న పెద్దపెల్లి పోలీసులు

**మృతుడి వివరములు..**

యాదగిరి ఓదెలు, 55 హనుమంతుని పేట గ్రామం పెద్దపల్లి మండలం

**నిందితుడి వివరములు:**

యాదగిరి రాజశేఖర్ హనుమంతుని పేట గ్రామం

16న రాత్రి 8:30 గంటలకు తన భర్త అయినా యాదగిరి ఓదెలును, వారి కుమారుడైన యాదగిరి రాజశేఖర్ వారి ఇంటి ముందు కత్తితో పొడిచి చంపినాడని యాదగిరి లసుమమ్మ అదే రోజు రాత్రి 11 గంటలకు ఫిర్యాదు ఇవ్వనైనది. ఇట్టి ఫిర్యాదు పై పెద్దపల్లి పోలీస్ స్టేషన్ నందు ఐపీసీ సెక్షన్ ప్రకారం 302 క్రింద కేసు నమోదు చేయబడినది.

**నేర వివరములు..**

మృతుడైన యాదగిరి ఓదెలు మ్యాట్రిమోనియల్ ఏజెంట్ గా జీవనం సాగిస్తాడు. మృతుడికి ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు సంతానం కూతుర్ల ఇద్దరికీ వివాహాలు అయినాయి, కొడుకు రాజశేఖర్ ఐటిఐ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి వద్దనే ఖాళీగా ఉంటున్నాడు. ఓదెలు మ్యాట్రిమోనియల్ ఏజెంట్ అనే పని నెపంతో ఇంటికి సక్రమంగా




రాకుండా మద్యానికి అలవాటు పడి బయటనే తిరుగుతుండేవాడు. ఓదెలు ఇంటికి వచ్చిన ప్రతిసారి తను ఇంటి బాగోగులు చూసుకోవడం లేదని ఓదెలు కొడుకైన రాజశేఖర్ అతనిని ప్రశ్నించేవాడు ఆ క్రమంలో ఓదెలు, రాజశేఖర్ తో గొడవపడి తిట్టి కొట్టుచుండేవాడు. ఈ విధంగా తరచూ వారి మధ్య గొడవలు జరుగుతుండేవి. ఇట్టి గొడవల వల్ల తండ్రి పై అసహనం కోపంతో రగిలిపోతున్న రాజశేఖర్ తన తండ్రి యొక్క అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో తేదీ 16.02.24 రోజున సాయంత్రం అందాజ ఏడున్నర గంటలకు ఓదెలు మందు తాగి హనుమంతుని పేట గ్రామంలో తన ఇంటికి రాగా అప్పటికే ఓదెలను అడ్డు తొలగించుకోవాలని చూస్తున్న అతని కొడుకు అయినా రాజశేఖర్ అదే అదునుగా చూసుకొని అతడిని చంపాలనే ఉద్దేశ్యంతో అతనితో గొడవపడి కిచెన్ లో గల కూరగాయలు కోసే కత్తిని తీసుకొని ఓదెలు చాతిపై, పొట్టపై భాగంలో పొడవుగా తీవ్ర రక్తస్రావమై ఓదెలు తన ఇంటి ముందు వాకిట్లో రాత్రి 8.30 గంటలకు చనిపోయాడు. నేరం జరిగిన వెంటనే సమాచారం అందుకొని పెద్దపెల్లి ఏసిపి గజ్జి.కృష్ణ గ ఆధ్వర్యంలో పెద్దపల్లి సీ ఐ ఆర్.కృష్ణ, ఎస్సై బుద్దే.మల్లేష్ లు సిబ్బంది యుక్తంగా ఘటన స్థలానికి చేరుకొని అన్ని సాక్షాదారాలు సేకరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం మార్చురీకి తరలించి, ఆ తదుపరి నిందితుడిని ఈరోజు ఉదయం 5.30 గంటలకు అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్తం, ఈరోజు కోర్టు మందు హాజరు పరచబడును.

# కొత్తగూడెంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**- కేసీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోనేరు చిన్ని**

**- పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి కోనేరు చిన్ని**

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.17/అక్షరం న్యూస్:** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ జన్మదిన సందర్భంగా కొత్తగూడెం పట్టణ రైల్వే స్టేషన్ వద్ద కేక్ కట్ చేసి బీఆర్ ఎస్ నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకులు, మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధ్యక్షులు కేసిఆర్ 70వ జన్మదిన సందర్భంగా పోరాటాల పురిటి గడ్డ కొత్తగూడెంలో తెలంగాణ కోసం పోరాటం చేసిన తెలంగాణ వాదులు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ కలలు కన్న తెలంగాణలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ పదేళ్ల పాలనలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల్లో ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళారని, ఈక్రమంలో కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో




నేడు అనధికార పవర్ కట్ ఉందని ,ఆసరా పెన్షన్లు రెండు నెలలకు ఒకసారి కూడా రావటం లేదని, రైతు బంధు డబ్బులు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటో కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు.

# కొత్తగూడెం మున్సిపాలిటిలో కోట్లకు పడగలెత్తిన షాడో కౌన్సిలర్లు

**- వీరి అవినీతి,సెటిల్మెంట్లపై విచారణ జరిపించాలని కోరుతున్న రాజకీయ విశ్లేషకులు**
**- బీఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణం కూడా వీరేనని సొంతపార్టీ నాయకుల ఆరోపణలు**
**- బీఆర్ఎస్ గెలుపులో చెల్లని షాడో కౌన్సిలర్లు కాంగ్రెస్ లో మాత్రం చెల్లుతారా అంటూ సెటైర్లు వేస్తున్న జనం**




**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఫిబ్రవరి.17/ అక్షరం న్యూస్:** భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణ మున్సిపల్ మహిళా కౌన్సిలర్ల భర్తల సెటిల్మెంట్ల దందా పై విచారణ జరిపించాలని రాజకీయ విశ్లేషకులు కోరుతున్నారు. ఎన్నికల అనంతరం కోట్ల రూపాయలు ఖర్చు చేసి మున్సిపల్ చైర్ పర్సన్ పీఠం పై గురి పెట్టిన షాడో కౌన్సిలర్లకు ఇన్ని కోట్ల రూపాయల సొమ్ము ఎక్కడిదని ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా ను నట్టేట ముంచింది వీరే నని బీఆర్ఎస్ నేతలు చెప్పకనే చెబుతున్నారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే వనమా కు దెగ్గరగా ఉంటూనే జలగం కు అనుకూలంగా పని చేసి బీఆర్ఎస్ ను మూడవ స్థానంలో నిలబెట్టారని బహిరంగంగానే చర్చించుకుంటున్నా రాజకీయ విశ్లేషకులు. వీరు ఇప్పుడు కాంగ్రెస్ లో చేరి ఇంకా ఎంత సొమ్ము వెనక వేసుకునే ప్లాన్ లో ఉన్నారో నని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. షాడో కౌన్సిలర్ల చేతివాటానికి ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, మహిళా కౌన్సిలర్ల భర్తల సెటిల్మెంట్లపై ప్రతి వార్డులో ఎన్నో కథలు గుట్టలు గుట్టలుగా ఉన్నాయని, వార్డులో ఎవరికి దళిత బంధు కావాలన్నా ,ఎవరికి ఇంటి పట్టా రావాలన్నా ,ఆఖరికి పింఛన్ లోను అలాగే ఎవరైనా ఇల్లు అమ్ముకోవలన్నా వీరి దెగ్గరకు రావాల్సిందే ,వీరికి ఎంతో అంత ముట్ట చెప్పాల్సిందే ,లేక పోతే ఇక అంతే సంగతులు ,నియోజకవర్గ వ్యాప్తంగా పంపిణీ చేసిన దళితబంధు పథకం పంపిణీ పై సిబిఐ విచారణ జరిపితే మొత్తం షాడో కౌన్సిలర్ల భాగోతం బయటపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఒక్కో దళితబంధు పథకానికి సుమారు 3నుండి5 లక్షల వరకు వసూళ్లు చేసినట్టు షాడో కౌన్సిలర్ల పై ఆ వార్డు ప్రజల నుంచే ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికలకు ఇంకా కొన్ని నెలలు మాత్రమే ఉండడం ఇంతదాని కోసం అవిశ్వాస తీర్మానం చేయాలని షాడో కౌన్సిలర్ల భర్తలు హడావుడి చేయడం వెనుక మతలబు ఏంటని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చైర్ పర్సన్ పని తీరు నచ్చకపోతే ఇన్ని రోజులు ఆమెతో కలిసి ఎలా పని చేశారని , అసెంబ్లీ ఎన్నికల్లో తారుమారైన విజయాన్ని చూసి వీరు రంగులు మారుస్తున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా ఏ ఎండకు ఆ గొడుగు పట్టే షాడో కౌన్సిలర్ల చేతివాటం పై విచారణ జరిపి వార్డుల్లో జరుగుతున్న వైట్ కాలర్ అవినీతిని అరికట్టాలని పలువురు రాజకీయ విశ్లేషకులు, ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్‌లో ఉత్తమ ప్రతిభ





**- 12 మెడల్స్ సాధించిన ఆరుగురు విద్యార్థులు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):** ఈ నెల 7 నుండి 11 వరకు న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన మూడవ ఇండియా ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్ లో మండలానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. భీమదేవరపల్లి మండలానికి చెందిన ఆరుగురు విద్యార్థులు, 12 మెడల్స్ సాధించినట్లు కోచ్ సిరిగిరి సాంబశివ తెలిపారు. 47 కేటగిరి వెయిట్ లిఫ్టింగ్ లో డి. వాగ్దేవి (1 బంగారం, 1 కాంస్య),50 కేటగిరి వెయిట్ లిఫ్టింగ్ లో డి. విభావసు (1 వెండి, 2 కాంస్య),42 కేటగిరి వెయిట్ లిఫ్టింగ్ లో ఎస్. వినీషా (1 వెండి, 1 కాంస్య), 37 కేటగిరి వెయిట్ లిఫ్టింగ్ లో కె. సాత్విక్ (1 కాంస్య),37 కేటగిరి వెయిట్ లిఫ్టింగ్ లో కె. సాత్విక (1 బంగారం, 1 కాంస్య),28 కేటగిరి వెయిట్ లిఫ్టింగ్ లో ఏ. సిరి చందన (2 కాంస్య) పతకాలను సాధించారు. అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సాధించిన విద్యార్థులను తెలంగాణ రాష్ట్ర కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రామాంజనేయులు, హనుమకొండ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరిగిరి తిరుపతి, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోడూరి ప్రకాష్



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ /ఫిబ్రవరి.17/అక్షరం న్యూస్:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా టిఆర్.వికె.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాష్ ఎర్రవల్లిలోని కేసీఆర్ స్వగృహం నందు కలిసి వారికీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, 2024 సంవత్సర టిఆర్.వీకే.ఎస్ సంఘ డైరీ మరియు క్యాలెండర్ అందజేశారు.

## సీతక్క పర్యటనను విజయవంతం చేయండి

**- గంగారం మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు**



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఫిబ్రవరి 17(అక్షరం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క పర్యటన సోమవారం ఉదయం 10 గంటలకు గంగారం కస్తూరిబా గురుకుల పాఠశాల రెండున్నర కోట్లతో నిర్మించబడిన నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్రమము, అభివృద్ధి పనిలో భాగంగా అదనపు కస్తూరిబా గురుకుల భవనం కోసం మరో రెండున్నర కోట్ల రూపాయల భవనం కోసం భూమి పూజ కార్యక్రమం నిర్వహించబడును ఇట్టి కార్యక్రమం సీతక్క చేతుల మీదుగా ప్రారంభోత్సవం భూమి పూజ కార్యక్రమం జరుగును అనంతరం గంగారం మండలం కేంద్రంలో మరియు బావురుగొండ గ్రామపంచాయతీ యందు సిసి రోడ్ల నిర్మాణం పనుల ప్రారంభించడం జరుగుతుంది. మధ్యాహ్నం 12:30 గంటలకు గంగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ల సమక్షంలో మంత్రి సీతక్కకు ఘన సన్మానం నిర్వహించబడును తదుపరి ఆసియా ఖండంలో అతిపెద్ద ఆదివాసి గిరిజన కుంభమేళా మహా జాతర ను పురస్కరించుకొని పగిడిద్ద రాజు దేవాలయంలో అభివృద్ధి పనులలో భాగంగా సిసి రోడ్ల ను ప్రారంభించడం జరుగుతుంది. పగిడిద్దరాజు పూజారుల సమక్షంలో దర్శనము పూజా కార్యక్రమంలో పాల్గొంటారు ఇట్టి కార్యక్రమంలో మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ విభాగం నాయకులు పాల్గొనగలరని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజాచైతన్యంకోసమేగావ్ చలో అభియాన్

**- బిజెపి మండల అధ్యక్షుడు: ఎస్ ఎన్ రెడ్డి**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 17/అక్షరం న్యూస్:** ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలనే ఉద్దేశంతోనే గావ్ చలో అభియా న్ పల్లెకు పోదాం పదండి అనే కార్యక్రమా న్ని చేపట్టినట్లు బిజెపి మండల అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి అన్నారు శనివారం ఎల్లారెడ్డి బిజెపి మండల శాఖ అధ్వర్యంలో బిజెపి జాతీయ నాయకత్వం ఆదేశాల మేరకు తె లంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్నటువంటి పల్లెకు పోదాం పదండి - గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగం గా అన్నాసాగర్ ఆజమాబాద్ గ్రామాలలో ని 233 234 235 పోలింగ్ బూతులలో ఇంటింటికి తిరిగి మోది జాతీయస్థాయిలో సాధించినటువంటి విజయాలను వివరించారు అలాగే మన రాష్ట్ర ప్రగతికి కృషిచేసి న అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కా ర్యదర్శి నరేష్ పీకే, కిసాన్ మోర్చా అధ్యక్షు డు సాయి రెడ్డి సీనియర్ నాయకులు సం గారెడ్డి శామల వెంకటరెడ్డి గంగాధర్ కృష్ణ రెడ్డి యశ్వంత్ అశోక్ సాయిలు తదితరు లు పాల్గొన్నారు.

# అవినీతి కౌన్సిలర్లు పార్టీ మారితే సుద్దపూసలవుతారా..!!?

**- మున్సిపల్ చైర్ పర్సన్ అవిశ్వాస తీర్మాన విషయంలో చేతులు మారుతున్నా లక్షల రూపాయలు**
**- మున్సిపల్ కౌన్సిలర్ల వ్యవహారంపై విచారణ జరిపించాలి**
**- కౌన్సిలర్ల తీరు చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడేలా ఉంది బీఎస్పీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ : యెర్రా కామేష్**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఫిబ్రవరి.17/ అక్షరం న్యూస్:** గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూములు కబ్జాలకు,లక్షల రూపాయల అవినీతికి పాల్పడిన కౌన్సిలర్లు,వారి భర్తలు పార్టీ మారితే సుద్దపూసలవుతారా అని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ ప్రశ్నించారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలోకి వెళ్లి తమ స్వప్రయోజనాల కోసం పాకులాడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి వారి వల్ల అభివృద్ధి జరగదని అన్నారు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈ సంస్కృతి రోజురోజుకు పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సిలర్లు వార్డుల వారిగా అభివృద్ధి చేయాల్సింది పోయి గోవా, హైదరాబాద్, విశాఖపట్నం లాంటి ప్రాంతాలకు విహారయాత్రలకు వెళుతూ వారికి వారే ఒక రేటును ఫిక్స్ చేసుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు, ప్రజా జీవితంలో నిస్వార్థ సేవలు చేసేవారు రోజురోజుకీ కనుమరుగైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిస్సిగ్గుగా పార్టీలు మారుతున్న వారి చరిత్రను ప్రజల ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. సంవత్సరకాలం లేని చైర్ పర్సన్ పదవి కోసం అవిశ్వాస తీర్మానం అనే వీధి నాటకానికి తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నాటకంలో ప్రతి ఒక్కరు అవార్డులు పండించేంత నటనను ప్రదర్శిస్తూ నమ్మి ఓట్లు వేసిన ప్రజలకు రిక్తహస్తం చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాల కోసం, ఎన్నుకున్న ప్రజలకు జవాబుదారితనంగా అభివృద్ధి చేయాల్సింది పోయి కేవలం డబ్బే పరమావధిగా అధికార పార్టీ నాయకుల మోచేతి నీళ్లు తాగుతున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో అయినా ఇలాంటి వారికి గుణపాఠం చెప్పే విధంగా బీఎస్పీ పార్టీ పూర్తిస్థాయి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి ముందుకు వెళుతుందని స్పష్టం చేశారు. మున్సిపల్ కౌన్సిలర్ల తీరు ఊసరవెల్లి కూడా సిగ్గు పడేలా ఉందని, చైర్ పర్సన్ అవిశ్వాస విషయంలో చేతులు మారుతున్న లక్షల రూపాయల వ్యవహారంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.
ఈకార్యక్రమంలో సాయి,అసెంబ్లీ ఇంచార్జ్ నాగుల రవికుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్, సందెల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సిందె రామోజీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్**




**కొడకండ్ల,ఫిబ్రవరి17(అక్షరం న్యూస్):** తెలంగాణ జాతిపిత,అపర భగీరథుడు,రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను కొడకండ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు.కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ ధారవత్ జ్యోతి నాయక్,కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పేరం రాము,మాజీ రైతు సమన్వయ సమితి మండల కో-ఆడినేటర్ దీకొండ వెంకటేశ్వర్ రావు,మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు పసునూరి మధుసూదన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందించాడని, కేసీఆర్ సంపూర్ణ ఆయురారోగ్యా లతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మసురం వెంకట నారాయణ, నాయకులు బాకీ ప్రేమ్ కుమార్, రాగ్య నాయక్,బోయిని రమేష్, మహమ్మద్ షెన్న,అందె మల్లేష్, అందె రఘుపతి,మధు,యాకు, బాలాజీ,మరియు కేసీఆర్ మరియు దయన్న అభిమానులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల సూచనలు






**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఫిబ్రవరి 17, అక్షరం న్యూస్:** తెలంగాణలో అతిపెద్ద సమ్మక్క సారలమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని పెద్దపల్లి ఏ.సి.పి. గజ్జి కృష్ణ సూచించారు.శనివారం రోజు సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్ ఓదెల కాల్వ శ్రీరాంపూర్ జూలపల్లి ఎలిగేడు సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ సభ్యుల సమావేశం సీ.ఐ. కర్రె జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎ.సి.పి మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా సమ్మక్క సారలమ్మ జాతర వేడుకలు వైభవంగా జరుగుతాయని, జాతరకు అధిక మొత్తంలో భక్తులు రావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉంటాయని, జాతర ఆవరణలో చోరీలు జరిగే ఆస్కారం ఉంటుందని అందుకు జాతర ప్రాంతాన్ని సి.సి కెమెరాల పర్యవేక్షణలో ఉండేలా పోలీస్ సిబ్బంది పర్యవేక్షిన్చాలని తెలిపారు. జాతరలో ఇబ్బందులు లేకుండా ఎన్.ఎస్.ఎస్. ఎన్.సి.సి.వాలంటీర్ ల సహకారాన్ని తీసుకోవాలని, వారికి ప్రత్యేక గుర్తింపు ఉండేలా డ్రెస్ కోడ్ ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా మూడు రోజులు అధిక రద్దీ ఉంటుంది కాబట్టి భక్తులకు ఇబ్బందులు కలగకుండా స్థలాలను ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు. జాతరలో మద్యం సేవించి వాహనాలకు మహిళలకు ఇబ్బందులు కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏస్.ఐ లు. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/సెప్టెంబర్ 17/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి మండలకేంద్రంలో బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కే సీఆర్ జన్మదిన వేడుకలను బీ.ఆర్.ఎస్ శ్రే ణులు శనివారం ఘనంగా నిర్వహించారు పట్టణ కేంద్రంలోని తెలంగాణ తల్లి ప్రాంగ ణంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయి లు పంచుకున్నారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చే శారుఈ సందర్భంగా బారాస పట్టణ అధ్య క్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ మాట్లా డుతూ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70 సంవత్సరాలు పూర్తి చేసుకుని 71వ సంవత్సరంలో అడుగుపె డుతున్నందునఆయన సంపూర్ణ ఆరోగ్య వంతంగా ఉండాలని భగవంతునికి వేడు కుంటున్నామనిరానున్న రోజుల్లో రాజకీయ పరంగా కేసీఆర్ నాయకత్వంలో మరిన్ని వి జయాలను సాధించాలని కోరుకుంటున్నా మని తెలిపారు ఈ కార్యక్రమంలో మునిసి పల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఇమ్రాన్ శ్రవణ్ కుమార్ పాల్తే నారాయణ మునిసిపల్ కో ఆప్షన్ మెంబర్ షేక్ ముజీ బుద్దిన్ రాజయ్య మాజీ సర్పంచులు అబ్దు ల్ అలీ రఘువీర్ గౌడ్ బర్కతుల్లా ఖాన్ ఎ రుకల సాయిలు బబ్లు తదితరులు పాల్గొ న్నారు.




# గొల్లపల్లిలో పడకేసిన పారిశుధ్యం..

## సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పట్టించుకోని అధికారులు..! పల్లెప్రకృతి వనం ఎండితే అటు చూసేవారేరీ..?

**హనుమకొండ/భీమదేవరపల్లి/ఫిబ్రవరి 17 (అక్షరం న్యూస్):**

గ్రామీణ ప్రాంతాలలో సరైన నిర్వహణ లేక పారిశుధ్యం పడకేసింది. ఎటు చూసినా చెత్తాచెదారంతో పల్లెలు కంపు కొడుతున్నాయి. గొల్లపల్లి గ్రామంలో పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. గ్రామంలో ఉండే డ్రైనేజీలు పూర్తిగా ధ్వంసమైన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో డ్రైనేజీ లోని మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్ల గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల గ్రామాల్లో పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినా, పనులు మాత్రం పెద్దగా జరగలేదు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నప్పటికీ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అమలులో మాత్రం విఫలమయ్యారని గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగునీరు చూస్తేనే తెలుస్తుంది. గొల్లపల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనం గూర్చి చెప్పనక్కర్లేదు. పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం ఎండిపోయింది. ప్రభుత్వం గ్రామాల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్న సంకల్పంతో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే, అధికారులు ఎవరు అటువైపు చూడకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారుతోంది. గ్రామాలకు కొత్త శోభ తీసుకురావడానికి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేయాలని గ్రామ పంచాయతీలకు సూచించింది. లక్షకు పైగా నిధులు కేటాయించి పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేస్తే గొల్లపల్లి గ్రామ పల్లె ప్రకృతి వనం పై అధికారులు మాత్రం శ్రద్ధ తీసుకోకపోవడంతో పర్యవేక్షణ కరువైంది. చిన్న గ్రామాలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు సైతం వ్యక్తమవుతున్నాయి.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609